మే నెల భారతి
వెలువడింది!
సాంఘిక, విజ్ఞాన, సారస్వతి విషయములపై
రచనలతో కథలతో వెలువడు మాసపత్రిక.
మీరు తప్పక చదవండి!

ఆంధ్రపత్రిక

301673
Regd. No. M 1118
FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO
న-పుటం: 50 న. చిక 36

మంగళవారం 7-5-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

నేపాలో ఎక్కడైన ప్రవేశించే స్వేచ్ఛ మనసేనలకు వుంది

లోక్‌సభలో ప్రశ్నకు నెహ్రూ జవాబు

చైనా నిర్బంధాలతో నిమిత్తంలేదని, ఐతే నిర్ణయం సేనానులదేనని వివరణ

న్యూఢిల్లీ, మే 6

ఉత్తరసరిహద్దులో చైనా ఖాళీ చేసిపోయిన నేపాళ ప్రాంతంలో ఎక్కడికైనాసరే భారతదేశం తన సేనలను పంపుకోగల స్వేచ్ఛను కలిగివున్నదని ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో పునరుద్ఘాటించారు.

సైన్యాలను అక్కడికి పంపే విషయంలో చైనా తానై విధించిన నిర్బంధాలకు భారతదేశం కట్టుబడిలేదు అన్న హామీ ఇవ్వవలసిందిగా శ్రీ త్యాగి చేసిన అభ్యర్థనకు సమాధానంగా "మనకు అవసరమని తోచిన చర్యలను అన్నింటిని అవలంబించగల స్వాతంత్ర్యం మనకు ఉంది" అని శ్రీ నెహ్రూ స్పష్టంచేశారు.

ఈ ప్రకటన నేడు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో వచ్చింది. అట్లాగే భారత్ పాకిస్తాన్ సమస్యలనుగూర్చిన ప్రసక్తి గూడా వచ్చింది. ఈ సమస్యలపై శ్రీ హిందాబారువా ప్రశ్నచేశారు దానికి సమాధానంగా శ్రీ నెహ్రూ "ఈ ఉభయదేశాల మధ్యను వున్న సమస్యలను ఏస్థాయిలో కలుసుకొని చర్చించడానికైనా భారత్‌కు అభ్యంతరంలేదు" అని వివృష్టం చేశారు.

భారత పాకిస్తాన్‌ల మధ్య ఈ వ్యవహారంలో జరుగుతున్న మంతనాలు పాకిస్తాన్ మొండితనం మూలంగా నవ్వులాట భాగవతంగా తయారైనాయి గనుక, భారతప్రభుత్వం ఈ మంతనాలను అధినాయకస్థాయిలో [illegible]న్నగురించి అలోచిస్తున్నదా అని శ్రీ బారువా ప్రశ్నించారు.

శ్రీ నెహ్రూ తమ సమాధానంలో ఇంకా ఇట్లా అన్నారు. అటువంటిమంతనాలు జరగడానికి పరిస్థితులు అనుకూలంగా వుండాలి, భారతదేశం ఒక్కటి అందుకు ప్రయత్నించి లాభంలేదు."

అంతకుముందు సరిహద్దుల వ్యవహారాన్ని గురించి శ్రీ ఎస్.ఎం. బెనర్జీ చేసిన ప్రశ్నకు సమాధానంగా, నేపాలో అస్సాం రైఫిల్ బలగాలు కెమాంగ్ డివిజన్‌లో ఖంజమా నేదాక వెళ్ళాయి, బోండిలా ప్రాంతంలో యుద్ధ ఖైదీలు తిరిగిరావడానికి వీలుగా మార్గాలనుగూడా ఈ రైఫిల్‌బలగాలు బాగుచేస్తున్నాయని శ్రీమతి లక్ష్మీమీనన్ వెల్లడిచేశారు.

శ్రీ బారువా కొంటూ ప్రతిపాదనల కింద భారతదేశం తన సైన్యాలను మెక్‌మాహన్ సరిహద్దుదాకా పంపవచ్చు, అస్సాం రైఫిల్ బలాలస్థానే సైన్యాన్ని పంపడానికి ఎందుకు భారతప్రభుత్వం పూనుకోడంలేదు?

శ్రీ నెహ్రూ ఇంతవరకు ఆ ప్రాంతాలకు అస్సాం రైఫిళ్లను తప్ప, ఇంకా ఏసైన్యాన్ని పంపించలేదు. ఆ సైన్యాన్ని ఎప్పుడు పంపాలి, ఎక్కడికి పంపాలి అన్న విషయాన్ని రక్షణ బలాధిపతులు తేల్చవలసిన విషయం.

నైలునదిలో లాంచి ప్రమాదం

రాష్ట్రపతి సానుభూతి

న్యూఢిల్లీ, మే 6: నైలునదిలో జరిగిన లాంచి ప్రమాదంవల్ల సానుభూతి, వివరాన్ని వ్యక్తంచేస్తూ రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ ఇరాన్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్‌కు ఒక సందేశాన్ని పంపించారు.

ఈ ప్రమాదంలో మరణించినవారి కుటుంబాలకు, బంధువులకు తన సానుభూతిని అందజేయవలసి దిగా గూడా రాష్ట్రపతి ఈ సందేశంలో నాసర్‌ను అభ్యర్థించారు.

ఈ ప్రమాదంలో దాదాపు 150, 200 మందిదాకా దాదాపు 59 మంది శవాలు ఇప్పటివరకు దొరికాయి. మునిగిపోయినవారిలో స్త్రీలు, పిల్లలు చాలామంది వున్నట్లు తెలుస్తున్నది. ఇంకా ఇతరుల శవాలకోసం గూడా గాలింపు కొనసాగుతున్నది.

50 మంది ప్రయాణీకులు పట్టేలాంచిలో దాదాపు 200 మందిని ఎక్కించడంవల్లనే లాంచి బరువెక్కి ఈ ప్రమాదానికి లోనైనట్లు తెలుస్తున్నది.

అర్ధరాత్రి ఈ లాంచి కుయ్యూయ్యారవులో ప్రవేశిస్తూండగా, ప్రయాణీకులు దరూ లాంచీలోఒకేవైపు కు రావడం జరిగింది. దానితో లాంచిలో కిందికి వెళ్లిపోయింది.

ఇందులోవున్న ప్రయాణీకులలో 8 మంది మాత్రం బతికి బయటపడ్డారు.

నదిగట్టు దగ్గరగా వున్నా, ఈతరాక కొందరు మునిగిపోయారు.

స్త్రీలు బుర్కాలు అడ్డంవచ్చి దెబ్బతిన్నారు.

అధికారులు ఆ లాంచి కెప్టెన్‌ను, యజమానులను అరెస్టు చేశారు



మే దినోత్సవాన్ని పురస్కరించుకుని మాస్కోలోని రెడ్‌స్క్వేర్‌లో జరిగిన సైనికపరేడు సందర్భంలో సోవియెట్ రాకెట్ రాకెట్లను శకటాలమీద ఊరేగించారు. సోవియెట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్, ప్రస్తుతం రష్యాలో పర్యటిస్తున్న క్యూబా ప్రధాని డా॥ కాస్ట్రో లెనిన్ సమాధిమీద నిల్చుని ఈ ప్రదర్శనలను తిలకించారు

ఆర్థిక సౌష్ఠవము పైననే దేశ సౌష్ఠవము ఆధారపడివుంది

సహకారవ్యవసాయ సంఘాలు

ఆర్థిక సహాయ విధానంలో మార్పు

న్యూఢిల్లీ, మే 5: ప్రయోగ పథకాలు అమలులోవున్న ప్రాంతాలలోను, ఇతర ప్రాంతాలలోను సహకార వ్యవసాయ సంఘాలకు చెయ్యదగు ఆర్థిక సహాయ విధానం ఈ సంవత్సరంనుంచి పునర్నిర్ణయించబడింది.

1963-64 నుంచి రాష్ట్రాలు ప్రణాళికల గరిష్ఠ పరిమితితో నిమిత్తంలేకుండా వ్యవసాయ సంఘాలకు కేంద్రం సహాయం చెయ్యదలచింది కాబట్టి 1963-64 సంవత్సరానికి ప్రయోగ పథకాలు అమలులోవున్న ప్రాంతాలలోవున్న ప్రాంతాలలో సహకార వ్యవసాయానికి మరింత విస్తృతమైన కార్యక్రమం తయారు చెయ్యవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలు కోరబడినవి. కొత్త ప్రతిపాదనను వెంటనే పంపవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం కోరింది.

బస్సుచార్జీలలో కొత్త రేట్లు

ముసాయిదా ప్రతిపాదనలు ప్రకటన: అభ్యంతరాలు తెలుపుకోవచ్చు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 6: రాష్ట్రంలో బస్సు రేట్లను పెంచే ఉద్దేశంలో, వాటిని తాను ఏ విధంగా పెంచదలచుకున్నది సూచిస్తూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర రవాణా అధికార వర్గానికి పంపిన ఆదేశపత్రం ముసాయిదా ఇప్పుడు ప్రకటింపబడింది. ఈ ప్రతిపాదనలకు అభ్యంతరాలు తెల్పేవారు; వాటిని ఆంతరంగిక శాఖ ద్వితీయ కార్యదర్శికి పంపుకోవచ్చు.

ఈ ముసాయిదాలో పేర్కొనబడిన కొత్త రేటు. ఈ విధంగా వున్నాయి.

(1) మూడూలు రూట్లమీద: టపున్ సర్వీసులోవున్న పట్టణాలను మినహాయించి అక్కడ మొఫెసిల్ రూట్లమీద కిలోమీటరు 1 కి 3¾ నయాపైసలు; అయితే 6 మైళ్ళలోపు ప్రయాణాలకు 25 నయాపైసలకన్నా ఎక్కువ వసూలుచేయగూడదు.

(2) ఎక్స్‌ప్రెస్ రూట్లు: ఇప్పూరు-వరరామచంద్రపురం; కూనవరం-భద్రాచలం; కూనవరం-దుమ్మగూడెం; భద్రాచలం - వెంకటాపురం మార్గాలమీద కిలోమీటరు 1 కి 4 2/5 నయాపైసలు; అయితే ఈ మార్గాలలో 10 మైళ్ళలోపు ప్రయాణాలకు 40 నయాపైసలకన్నా ఎక్కువ చార్జీ వసూలు చేయరాదు.

(3) కొండరోడ్డు: తిరుమలై - తిరుపతి ఘాట్‌రోడ్డులుమినహా తక్కిన అన్ని కొండ రోడ్డుమీదపోలే — బస్సులలో కిలోమీటరు 1 కి 5 నయాపైసలు; అయితే 6 మైళ్ళలోపు ప్రయాణాలకు 40 నయాపైసలకన్నా ఎక్కువ చార్జీ వసూలుచేయకూడదు.

తిరుపతి ఘాట్‌రోడ్డుమీద కిలోమీటరుకు 6¼ నయాపైసలు వసూలుచేస్తారు.

(4) పట్టణాలలో, నగరాలలో:- పట్టణాలలో, నగరాలలో తిరిగే బస్సులలో మొదటి స్టేజీవరకు 5 నయాపైసలు; ఆతర్వాత ప్రతిఒక్క స్టేజికి 3 నయాపైసలు చొప్పున చార్జివిధించాలి. స్టేజికి, స్టేజికిదూరం దాదాపు ఒకమైలు చొప్పున అంచనా.

(5) జంటనగరాలు:- హైదరాబాదు, సికింద్రాబాదులలో మాత్రం బస్సు రేటు ఈ క్రింది విధంగా వుంటుంది.

(1) మొదటిస్టేజి 10 నయాపైసలు.

(2) రెండవస్టేజి (అది మైలుదూరం కిందిలెక్క) 5 నయాపైసలు.

(3) మూడవస్టేజి, ఆపైన స్టేజీలకు (రెండుమైళ్లు ఎడంగా వుంటాయని అంచనా) 5 నయాపైసలు.

(4) ఎక్స్‌ప్రెస్ బస్సులు:-మూడూలు రూట్లలో బస్సు చార్జీలమీద 50% అధికం. ప్రత్యేకమైన చార్జీలు విధించవచ్చు.

చార్జీల మదింపులో 2½ నయాపైసలకు పైనబడినదంతా 5 నయాపైసలకు కింగణపకు వస్తుంది. అంతకుకోపైతే, పదిలి వేస్తారు.

ప్రత్యేక సందర్భంలో నడిపే స్పెషల్ బస్సులలో మూడూలు రేట్లమీద 50 శాతం అధికంగా వసూలుచేస్తారు.

2 పెద్ద ప్రాజెక్టులు

జపాన్ ఋణసహాయం

డెహ్రాడూన్, మే 6: భారత్‌లో 8 కోట్ల డాలర్ల న్యాయంతో కూడిన రెండు పెద్ద పారిశ్రామిక ప్రాజెక్టులను నిర్వహించటానికి జపాన్ నిశ్చయించుకోవటంతో భారత్‌పై జపాన్ మైత్రిలో నూతన అధ్యాయం ప్రారంభమయ్యిందని జపాన్ రాయబారి, డా. కోటో మట్సూడైరా నిన్న ఇచట వెల్లడి చేశారు.

భారత్-జపాన్ మైత్రీ సంఘానికి పారితోషికమిచ్చేందుకు వారు భారత సహాయ సంస్థ సభ్యత్వ రాజ్యంగా జపాన్ భారత్‌కు ఎన్ ఋణాన్ని అందజేస్తుందని తెల్పారు. గోళ్ఫ్‌పుర్‌లో ప్రవేశపెట్టబడ్డ పెద్దదైన ఎరువుల ఫాక్టరీని ఏర్పాటు చేయటానికి, దుర్గాపూర్ (పశ్చిమ బెంగాల్)లో మిశ్రమ ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయటానికి ఈ ఋణం వినియోగపడుతుంది ఈ ఫ్యాక్టరీలు ప్రభుత్వరంగంలో ఏర్పాటవుతాయి.

ఈ ఫ్యాక్టరీలు ఉత్పత్తి ప్రారంభించటానికి 3 నుండి 5 ఏళ్ల వరకు పడుతుందని రాయబారి తెల్పారు. ఈ ఫ్యాక్టరీలకు కావలసిన యంత్రాలను జపాన్ ప్రయోగసంస్థలు సరఫరా చేస్తాయి.

వచ్చే జూలైలో జపాన్ మొదటగా రూరకెలాలో తొలి ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పుతుందని రాయబారి తెలిపారు. ఈ ఫ్యాక్టరీలకు కావలసిన యంత్రాలను జపాన్ ప్రయోగసంస్థలు సరఫరా చేస్తాయి.

దేశం అంతకు ఒకేవిధమైన సెకండరీ విద్యావిధానం

సంపూర్ణానంద్ కమిటీ సూచనకు స్థాయీసంఘం ఆమోదముద్ర

పాట్నా, మే 6:

కేంద్ర విద్యాసలహాసంఘం తాలూకు సెకండరీ విద్యా స్థాయీసంఘం నిన్న ఇచట సమావేశమై సత్ఫలితాలనిచ్చే జాతీయ విద్యావిధానాన్ని రూపొందించాలని సంపూర్ణానంద్ కమిటీ చేసిన సిఫార్సును ఆమోదించింది.

రాష్ట్రాలతో సంప్రతింపులు జరిపి నిర్ణయాలను తీసుకున్న వెంటనే ఆ నిర్ణయాలు అఖిల భారత విధానాలుగా పాటింపబడాలని, అన్నిరాష్ట్రాలు వాటిని అనుసరించాలని స్థాయీసంఘం తెల్పింది.

జాతీయ విద్యా సిద్ధాంతాన్ని అమలులోకి తేవటానికి రాజ్యాంగంలో అవసరమైన మార్పును చేయగలని సంపూర్ణానంద్ కమిటీ సూచించింది. స్థాయీసంఘం ఈ సూచనను ఆమోదించలేదు.

పంజాబ్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు, డా. ఏ సి. జోషి సమావేశానికి అధ్యక్షత వహించారు. సమర్థులు, అనుభవజ్ఞులైన విద్యావేత్తలు, నిపుణులు సేవలకు ఒక కేంద్ర సంస్థను నెలకొల్పవలసిందిగా స్థాయీసంఘం సూచించింది.

విధానం గురించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవటానికి స్థాయీసంఘం సభ్యులతో చర్చిస్తూనే ఉంటుంది.

తొలిదశలో ఎనిమిదు 15 ఏళ్ళ విద్యాభ్యాసం ఉండాలని సూత్రంగా అంగీకరించబడింది. కాని రాష్ట్రాలన్నిటిచేత పాఠశాలల్లో ఒకేమాదిరి 11 ఏళ్ళ కోర్సును ఏర్పాటు చేయించటంలో చిక్కులు ఏర్పడుతున్నాయి.

హైయ్యర్ సెకండరీ విద్యాదశవరకు అనగా 17 ఏళ్ళ వయస్సువరకు సాంకేతిక, వృత్తి విద్యా తత్సమ అన్నిరకాల విద్యాభ్యాసం కేంద్ర, రాష్ట్ర విద్యామంత్రిత్వశాఖల నిర్వహణలో ఉండాలని స్థాయీసంఘం సూచించింది. ఈ లక్ష్యం సిద్ధించేంతవరకు హైయ్యర్ సెకండరీ దశవరకు అన్నిరకాల విద్యను విద్యామంత్రిత్వశాఖ, రాష్ట్రవిద్యాశాఖలు సమన్వయపరచాలని కూడా సూచించింది.

బోధనాభాషను ఇంగ్లీషునుండి ప్రాంతీయ భాషలకు మార్చటానికి పాఠ్యగ్రంథాలను ప్రాంతీయ భాషలలోకి అనువదించేయాలని స్థాయీసంఘం సిఫార్సుచేసింది.

సాంకేతిక విద్యాస్థాయీసంఘం కూడా నిన్న ఇచట సమావేశమై సంపూర్ణానంద్ కమిటీ చేసిన మరికొన్ని సిఫార్సులను పరిశీలించింది. రాజస్థాన్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు, డా. ఎం. ఎస్. మెహతా అధ్యక్షత వహించారు.

సంపూర్ణానంద్ కమిటీ సూచించిన విధంగా హిందీ పరిచయజ్ఞానాన్ని పెంపొందించటానికి తాత్కాలికంగా వర్కుగా రోమన్‌లిపిని వాడటం శ్రీ సంపూర్ణానందగారి స్థాయీసంఘం భావించింది. హిందీ పుస్తకాలను ప్రాంతీయలిపిలో ప్రచురించటానికి సుముఖతను ప్రకటించింది.

ఉప్తరీ, శాస్త్రి నివేదికాంశాల వెల్లడిపై విచారణకు ప్రభుత్వం నిర్ణయం

పార్లమెంటులో ప్రకటన: కేంద్ర గూఢచారిశాఖవారు దర్యాప్తుచేస్తారని నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, మే 6: వివియన్ బోస్ సంఘం నివేదికపై దఫ్తరీ-శాస్త్రి సమర్పించిన నివేదిక మొదటి భాగాన్ని ఈ రహస్యంగా ఉంచి నప్పటికీ అది బైటికి పొక్కినట్లు పార్లమెంటులో నేడు భారత ప్రభుత్వ ప్రతినిధులు అంగీకరించారు. ఈ విషయమై దర్యాప్తుకు ఉత్తర్వు జారీ అయినట్లుకూడా తెలియజేశారు.

కొంతమంది పార్లమెంటు సభ్యులమధ్య ప్రచారంలోకి వచ్చిన కొన్నివ్రాతలు నివేదిక మొదటిభాగానికి పూర్తివాక్యాలు అని రాజ్యసభలో పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి, శ్రీ సత్యనారాయణ సిన్హా, లోక్‌సభలో పరిశ్రమల మంత్రి, శ్రీ నిత్యానంద కనుంగో వెల్లడి చేశారు.

దీనిని ఇంక గోప్యంగా ఉంచటంవల్ల ప్రయోజనం లేదనున ప్రభుత్వప్రతినిధులు రెండు సభలకు దాన్ని ఎత్తుబడి సమర్పించారు.

లోక్‌సభలో ఒకసభ్యుని ప్రశ్నకు సమాధానంగా ప్రధాని శ్రీ నెహ్రూ ఈ నివేదిక మొదటిభాగం బైటికి పొక్కిన విషయమై కేంద్ర సి. బి. డి. శాఖ దర్యాప్తు జరుపుతున్నదని తెల్పారు.

రాజ్యసభలో భూపేశ్ గుప్త సూచన

న్యూఢిల్లీ, మే 6: వివియన్ బోస్ విచారణ సంఘం కనుగొన్న విషయాలపై తమ అభిప్రాయాలను వివరిస్తూ శ్రీయుతులు దఫ్తరీ, విశ్వనాథశాస్త్రి సమర్పించిన నివేదిక మొదటిభాగం ఎలా బయటపడిందో విచారణ జరిపించాలని కేంద్రప్రభుత్వం నిశ్చయించింది.

పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నేడు రాజ్యసభలో మాట్లాడుతూ, కొందరు పార్లమెంటు సభ్యులకు అందిన వ్రాతం (నివేదిక ప్రతుల) "రహస్య వ్రాతం"గా భావించి ప్రభుత్వం బయటపెట్టని నివేదికకు నిజమైన నకలేనని చెప్పారు. ఆ నివేదిక ఇప్పుడు ఎలాగూ వెల్లడి అయిందికాబట్టి, దానిని రహస్య వ్రాతంగా ప్రభుత్వం ఇప్పుడు భావించటం లేదనీ, అదువల్ల సభవారిముందు ఉంచబడిందని తెల్పారు.

"నివేదిక బయటపడినందుకు ప్రభుత్వం విచారిస్తున్నది. అది ఎట్లా జరిగిందో వెంటనే విచారించేందుకు ఉత్తర్వు జారీ చేయబడ్డది." అని కూడా ఆయన అన్నారు.

దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఈ విచారణ స్వరూపస్వభావాలను వివరిస్తూ, తమకు లభించినతరవరకూ ఈ విషయాన్ని కేబినెట్ కార్యదర్శికి అప్పగించటం జరిగిందనీ, "సమాజం గానే తీసుకున పోలీసుసహాయం, గూఢచారిదళ సహాయం స్వీకరిస్తార"నీ చెప్పారు.

కన్యూనిస్టువర్గం వారు కుడు శ్రీ భూపేష్‌గుప్త మాట్లాడుతూ, "నివేదికను బయటపెట్టడానికి నిరాకరించింది లగాయతూ, అది బయటపడేవరకూ ప్రభుత్వం వ్యవహరించిన తీరుతెన్నులపై పార్లమెంటులో వివరణ జరిగించాల"ని కోరారు.

శ్రీగుప్త ఇంకా ఇలా అన్నారు. "రహస్య పత్రమని చెప్పి, దానిని సభవారముందు ఉంచడానికి ప్రభుత్వం నిరాకరించింది కాని, అది బయటపడకుండా ఉండేందుకు తగుశ్రద్ధ తీసుకోలేదు. ప్రభుత్వం బేపరాగా వ్యవహరించింది. పత్రాలు బయటపడినందుకు ప్రభుత్వమేబాధ్యత వహించవలసి ఉంటుందని మేము అంటున్నాం.

"నివేదిక మొదటిభాగాన్ని వెల్లడించడానికి ఎందుకు నిరాకరించారో ప్రభుత్వం సంజాయిషీ చెప్పాలి. ఆ నివేదికను సంపూర్ణంగా మూసేహక్కు ప్రభుత్వానికి ఉన్నట్లే పార్లమెంటు సభ్యులందరికీ ఉంది. అది అనధికారికంగా బయటపడేట్లు చేసినట్లయితే, దానిని బయటపెట్టడానికి నిరాకరించటంలో తమ బాధ్యతను తప్పించుకోవచ్చునని ప్రభుత్వం ఆలోచించి ఉంటుందని మాకు అనుమానంగా ఉన్నది."

సభాపతి: వివరణ జరగాలనికోరే పద్ధతి ఇదికాదు. అందుకు తీర్మానం ప్రతిపాదించాలి.

శ్రీ భూపేశ్‌గుప్త: మీకు విన్నవించుకోవడమే కదా.

జయంతి కంపెనీలో జనరల్ కౌల్‌కు ఉద్యోగం

లోక్‌సభలో ప్రశ్నలు: అందుకు ప్రభుగ్వం అనుమతించిందని రక్షణమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మే 6:

పూర్వం నేపాళలో భారతసేనానిగా పనిచేసిన లెఫ్టినెంట్ జనరల్ కౌల్ జయంతి షిప్పింగ్ కంపెనీలో సలహాదారుడుగా చేరడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందని రక్షణ మంత్రి శ్రీ చవన్ నేడు లోక్‌సభలో తెలియజేశారు. శ్రీ కౌల్ టోకియోలో ఈ ఉద్యోగం చేస్తారు.

ఈ సందర్భంలో సభ్యులువేసిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ, ఈ ఉద్యోగంలో ఆయనకు సాలుకు 20 వేలడాలర్లు జీతం ఇస్తారని తనకు తెలిసిందని, ఈ మొత్తాన్ని రాబడి పన్నుతో నిమిత్తంలేకుండా చెల్లించగలరని గూడా శ్రీ చవన్ తెలియజేశారు.

శ్రీ కౌల్‌కు ఈ ఉద్యోగం ఇవ్వడంగాని, ఇంత జీతంఇవ్వాలని భారత ప్రభుత్వం సిఫార్సు చెయ్యలేదని గూడా రక్షణమంత్రి తెలియజెప్పారు. ప్రభుత్వం ప్రజల ఉద్యోగంనుంచి విరమించిన తర్వాత ఉద్యోగాలను ఇలా ఆయాకంపెనీలో ఉద్యోగాలలో చేరడానికి అనుమతి చేయడంవుంది అయితే ఆకంపెనీతో ఆ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగంలో వున్న కాలంలో సంబంధం వుండకూడదన్నదే ఇక్కడ షరతు" అన్నారు.

శ్రీ మంత్రి అనే సభ్యుడు జనరల్ కౌల్ మీద నేపాళ ఆజయాల సందర్భంలో వివరణ సాగుతూవుండగా ఈ ఉద్యోగంలో ఆయన చేరడానికి ఎట్లా అనుమతించారు; ఆయన ఈ ఉద్యోగం సందర్భంలో దేశంగూడా విడిచిపోతున్నారే? అని ప్రశ్నించారు.

అందుకు సమాధానంగా రక్షణమంత్రి ఇట్లా చెప్పారు: "ప్రస్తుత నేపాళ వ్యవహారంలో జరుగుతున్న వివరణ వల్ల ఆయనకు సంబంధించి జరిగడంలేదు. అందువల్ల ఆయన దేశం విడిచిపోవడాన్ని గూర్చిన సమస్యలేదు. ఈ విచారణ సైనికదృష్ట్యా మాత్రమే జరుగుతున్నది."

జాతీయ క్రమ శిక్షణ పథకం

ఖర్చేడు 182 లక్షల ఖర్చు: నిరుటికంటే 3 రెట్లు జాస్తి

న్యూఢిల్లీ, మే 5: జాతీయ క్రమశిక్షణ పథకానికి యీ ఆర్థికసంవత్సరంలో రు 182 లక్షల ఖర్చు అంచనావేశారు, క్రిందటి సంవత్సరం అయిన ఖర్చుకు యిది దాదాపు మూడు రెట్లు అధికము.

అత్యవసర పరిస్థితి అవసరాలకు అనుగుణంగా విద్యా కార్యక్రమాల సత్వర పునర్నిర్మాణానికి ఎంతటి ప్రాధాన్యాన్నిచ్చింది దీనిని బట్టి బోధపడుతుంది.

రేడియో లైసెన్సులు

ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, మే 5 ఇళ్లలోను వ్యాపార సంస్థలలోను ఉన్న రేడియోలకు లైసెన్సులు ఇచ్చేందుకు ఎక్స్‌ట్రా డిపార్ట్‌మెంటల్ పోస్టాఫీసులను అనుమతించాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించింది.

1963 జూన్ 1 వ తేదినుంచి ఎక్స్‌ట్రా డిపార్ట్‌మెంటల్ పోస్టాఫీసులు కూడా లైసెన్సులు జారీ చేస్తాయి.

శాండీస్ ప్రయాణం

బొంబాయి, మే 6 బ్రిటిష్ కమన్వెల్త్ వ్యవహారాల మంత్రి, శ్రీ డంకన్ శాండీస్ లండన్‌కు వెళ్ళేందుకు నేడిచటనుండి బయలుదేరి వెళ్లారు.

కొనుగోలుచేయునప్పుడు, ఆసందము, తృప్తి పొందండి

పురుషులు, స్త్రీలు & పిల్లలకు వివిధ రకములలో ఉల్లాసమైన చల్లదనము, సుఖము నిచ్చు బట్టలు. అందరి అభిరుచులకు సరిపడు వీరలు ఈ నేనేనికి యిప్పుడే వచ్చియున్నవి. ఖ్యాతిచెందిన మిల్లుల వద్దనుండి వచ్చిన ఫర్నిషింగ్ బట్టలు ప్రదర్శింపబడియున్నవి.

త్వరగా సందర్శించండి.

INDIA SILK HOUSE
192 MOUNT ROAD : MADRAS-2

కావలెను

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, పౌరుషులను నారిస్వంతబాధ్యతపై నియమించుకొనుటకు ఏజెంటుల్ని కావలెను.

ఊరు.	జిల్లా.
ఆకివీడు	పశ్చిమగోదావరి
మైలవరం	కృష్ణా

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

సి. పి. డబ్ల్యు. డి., మద్రాసు

దుగ్గిరాల వద్ద సెంట్రల్ పవర్ హౌస్ నిర్మాణానికై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఫుడ్ స్టోరేజ్ డివిజను, సి.పి.డబ్ల్యు.డి., మిల్టర్స్ రోడ్, కీలాక్, మద్రాసు-10 వారిచేత సీలు వేయబడిన టెండర్లు 22-5-63 తేదివరకు అందుకొనబడును. ఎస్టిమేటు మొత్తం రు. 2,89,028/- టెండరు ఫారం ఖరీదు రు. 15/- ఇతర వివరములకు 4-5-63 తేదీ ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

DA XI (199)/63

ఫిలిం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా. పూనా-4.

1963 జూలై 1 మొదలు ఫిలిం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, పూనా వద్ద మొదటి సంవత్సర రెగులర్ కోర్సులలో ప్రవేశము

చిత్రములందు నటించుటకు ప్రవేశముకోరు స్త్రీ అభ్యర్థులకు మాత్రము దరఖాస్తులను అందుకొను చివరితేదిని 27-4-63నుండి 20-5-63 వరకు ప్రిన్సిపాలుగారు పొడిగించియున్నారు. ఈ కోర్సులలో ప్రవేశించుటకై పురుష అభ్యర్థులనుండిగాని లేక నటన పాత్రలకొరకు యితర కోర్సులలో ప్రవేశము కోరు స్త్రీ మరియు పురుష అభ్యర్థులవద్దనుండిగాని దరఖాస్తులు అంగీకరించబడవు.

దరఖాస్తు పారములు మరియు ప్రాస్పెక్టసులకై ని దరఖాస్తుతో రు. 1/- విలువగల పోస్టులు అర్థరుసు జతపరచి ప్రిన్సిపాలు, ఫిలిం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, చిస్‌లుంకర్ రోడ్, పూనా-4 వారికి పంపి పొందవచ్చును.

DA:XXIV(22)/63

ప్రకటన

త్యాట్లూరు పంచాయతీ సమితిలో దిగువ కనుపరచిన పనులకుగాను 15-5-1963 తేది సాయంత్రం 4 గంటలవరకు సీలు వేసిన టెండర్లు పిలువబడుచున్నవి. 13-5-1963 తేది నుండి టెండరు షెడ్యూల్సు ఆఫీసులో లభించును. టెండరు షెడ్యూలు ఖరీదు ప్రథమ ధరావత్తు సత్రెనవల్ల సబ్ ట్రెజరీలో త్యాట్లూరు పంచాయతీ సమితి నిధులకు జమకట్టి ఎదురు చలానాలు దాఖలు చేయవలెను. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్, పాన్సిపల్ సర్టిఫికేట్ కూడ టెండరు షెడ్యూలుకు జతపరచవలెను.

వరుస సంఖ్య	పని పేరు	ప్రథమ ధరావతు	టెండరు షెడ్యూలు ఖరీదు	కాంట్రాక్టు విధము	కాల పరిమితి
		రు.	రు.		
1.	పెదకూరపాడు-బయ్యవరము రోడ్డులో మై 0/0నుండి 4/0 వరకు వంతెనల నిర్మాణము.	400/-	5-10	K2	మూడు మాసములు
2.	పెదకూరపాడు - బయ్యవరము రోడ్డులో మై 4/0నుండి 8/0 వరకు వంతెనల నిర్మాణము.	250/-	5-10	K2	మూడు మాసములు
3.	పెదకూరపాడు — బయ్యవరము రోడ్డుకు మై 0/0నుండి 4/0 వరకు పోషక మరమ్మత్తులు చేయుట.	500/-	5-10	K2	మూడు మాసములు
4.	పెదకూరపాడు - బయ్యవరము రోడ్డుకు మై 4/0 నుండి 8/0 వరకు పోషక మరమ్మత్తులు చేయుట.	275/-	5-10	K2	మూడు మాసములు

త్యాట్లూరు 2-5-63

ఆర్. వి. సుబ్బారావు,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

వాణిజ్య పరిశ్రమల శాఖ

ఆంధ్ర పేపరు మిల్లు, రాజమండ్రి - విస్తరణా పథకము క్రింద ఫ్యాక్టరీ భవనముల నిర్మాణమునకుగాను టెండరు నోటీసు

ఈ క్రింద పేర్కొనబడిన పనులకు, K2 కంట్రాక్టు క్రింద సీలు వేసిన టెండర్లు ప్రసిద్ధినొందిన సంస్థలనుండి గాని, లేక కేంద్ర, రాష్ట్ర P.W.D. కంట్రాక్టర్లనుండి గాని కోరబడుచున్నవి.

K2 కంట్రాక్టు (K2 - Contract)

సీరియల్ నెంబరు	పనియొక్క వివరము	కాంట్రాక్టు మొత్తము సొమ్ము (సుమారు లక్షలు)	కాంట్రాక్టు తీరు	ధరావతు సొమ్ము	ఎగ్రిమెంటు సంతకంచేసిన లగాయతు పని ముగింపు వలసిన కాలము	టెండరు డాక్యుమెంటు ఖరీదు + అమ్మకంపన్ను
		రు.		రు.		రు.
1.	"రైలు ఫార్వర్డింగ్, రోడ్ ఫార్వర్డింగ్, సేవర్ స్టోరేజ్ సార్టింగ్ రూమ్" B-3-4-5-6	6.20	K2	15,500	15 నెలలు	40.00 + 0.80
2.	షెడ్డింగ్ బిల్డింగు B. 16	2.10	K2	5.150	8 నెలలు	25.00 + 050

గమనిక :—

1. ఈ క్రింద సంతకముచేసినవారిచే టెండర్లు తేదీ 4-6-63 సా॥ 2 గం॥ వరకు తీసుకొనబడును. అదే దినము సా॥ 4 గం॥కు టెండర్లు తెరువబడును. టెండరుదార్లుగాని లేక వారి ప్రతినిధులుగాని టెండర్లు తెరువబడు సమయమున హాజరు కావచ్చును.

2. టెండర్లు నియమిత ఫారములలో దాఖలు చేయవలెను. ఈ ఫారములు, సూపరింటెండింగ్ ఇంజనీరు, స్పెషల్ సివిల్ ఇంజనీరింగ్ సర్కిల్, వాణిజ్య పరిశ్రమల శాఖ, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ వారికి దరఖాస్తు చేసి పైన తెలిసిన (7) వ కాలములోని సొమ్ము చెలానుద్వారా చెల్లించి పొందవచ్చును.

3. టెండరు షెడ్యూలు సొమ్మును చెలాను రూపమున "XXIX INDUSTRIES MISCELLANEOUS RECEIPTS — SALES PROCEEDS COST OF TENDER SCHEDULES" అను క్రెడిట్ హెడ్‌నకు చెల్లింపవచ్చును. వేరు చెలానుద్వారా సెల్సుటాక్సు చెల్లించుట అవసరము. దాని క్రెడిట్ హెడ్డు "MAJOR HEAD "XII A" OTHER TAXES DUTIES - D - OTHER ITEMS, SALES TAX" ద్వారా సూపరింటెండింగ్ ఇంజనీరు, స్పెషల్ సివిల్ ఇంజనీరింగు సర్కిల్, వాణిజ్య పరిశ్రమల శాఖ, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్‌నకు చెల్లింపవలెను.

4. ధరావత్తు సొమ్మును ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, కన్‌స్ట్రక్షన్ డివిజను (సివిలు) - (construction Division Civil) ఆంధ్ర పేపరు మిల్లు, రాజమండ్రి, ఆంధ్ర॥ నకు చెలానుద్వారా లేక షెడ్యూలు బ్యాంకు యొక్క బ్యాంకు డ్రాఫ్ట్ ద్వారా చెల్లింపవలెను. చెక్కులు అంగీకరించబడవు. ధరావతు సొమ్ముయొక్క క్రెడిట్ హెడ్డు (Credit Head) "T. II Deposits and Advances - Advances not bearing interest, Public Works Deposits (Works under Industries Dept.) Earnest Money Deposit"

5. టెండరు షెడ్యూలు కొనుటకై దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేదీ 15-5-63. తేది 17-5-63 నుండి 25-5-63 వరకు పోస్టుద్వారాను మరియు 31-5-63 వరకు స్వయముగా పొందువారికిని టెండరు షెడ్యూలు అమ్మబడును. పోస్టుద్వారా పంపుటలో ఏలాంటి నష్టమునకు గాని, లేక ఆలస్యమునకు గాని డిపార్టుమెంటువారు బాధ్యులు కారు. కొన్ని టెండరు షెడ్యూలు కాపీలు మాత్రము ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆంధ్ర పేపరు మిల్లు, రాజమండ్రివారినుండి పొందవచ్చును.

6. పని పైనపేర్కొనబడిన కాలము(Time)లో అన్నివిధములుగా పూర్తిచేయవలెను.

7. ఆదాయపు పన్ను క్లియరెన్సు సర్టిఫికేటు దాఖలుచేయు కంట్రాక్టర్లుమాత్రము పని పొందుటకు అర్హులు.

8. పనులు ఆగస్టు 1951 (పునర్ముద్రణ 1956) M.D.S.S. ప్రకారము చేయబడవలెను.

9. ఈ దిగువ సంతకము చేసినవారు ఒక టెండరునుగాని లేక అన్ని టెండర్లనుగాని ఏ విధములైన కారణములు తెలుపకుండా నిరాకరించుటకు హక్కు కలిగియున్నారు.

(సం) సయ్యద్ హసన్ అలీ,
సూపరింటెండెంగ్ ఇంజనీరు
స్పెషల్ సివిల్ ఇంజనీరింగ్ సర్కిల్. వాణిజ్య పరిశ్రమల శాఖ, హైదరాబాదు.

శ్రీ జాకబ్ సన్ స్మృతి

ఎఫ్. ఎస్. సి., మే 5 : ఆర్జెంటీనా ప్రసిద్ధి మేనేజింగ్ డైరెక్టరు శ్రీ పి. జాకబ్‌సన్ ఆర్నెళ్ల క్రితం గుండెపోటు అనుభవించి ఆస్పత్రిలో మరణించారు.

నందికొట్కూరు పంచాయతి

వేలము నోటీసు

ఇందువల్ల యావన్మందికి తెలియజేయడమేమనగా నందికొట్కూరు పంచాయతి కంపోస్టు ఎరువు 14 5-63తేది సా. 2 గంటలనుండి పంచాయతి కంపోస్టు అవరణములో పంచాయతి కార్యనిర్వాహణాధికారిచే వేలం వేయబడును. కావలసినవారు గుంత 1కి రు. 25 ధరావత్తు ముందుగా చెల్లించి వేలానికి రావలెను. ఇతర వివరములు పంచాయతి ఆఫీసులో తెలుసుకొనగలరు

కార్యనిర్వాహణాధికారి
నందికొట్కూరు పంచాయతి, కర్నూలుజిల్లా.

ఆగ్నేయ రైల్వే

ఎంప్లాయిమెంటు నోటీసు

No. P/CEE/REC/EF of May 1963

(1) భారత పౌరులు మరియు భారతదేశమున నివసించుచున్న పాకిస్తాన్ నుండి వలస వచ్చిన భారత పౌరులు (ii) సర్టిఫికేట్ పొందినవారి ప్రజలు మరియు (iii) నేపాల్ ప్రజలు (వీరు తమ అర్హతలను బుజువుపరచు సర్టిఫికేటులను దాఖలు చేయవలెను) వద్దనుండి 8 ఖాళీల సీనియర్ ఎలెక్ట్రికల్ ఫోర్‌మెన్ ఉద్యోగాలకు దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతం స్కేలు: రు 450-575 లతో పాటు అలవెన్సులు.

2. ప్రత్యేక అర్హతలు, అనుభవము గల అభ్యర్థులకు ఎక్కువ ప్రారంభ జీతం మంజూరు చేయబడును.

3. 8 ఖాళీలలో షెడ్యూల్డ్ కులముల వారికి 2 ఖాళీలును, షెడ్యూల్డ్ తెగలవారికి 1 ఖాళీయు రిజర్వు చేయబడును. షెడ్యూల్డ్ కులము, షెడ్యూల్డ్ తెగలనుండి తగిన అభ్యర్థులు లభించనిచో రిజర్వు చేసిన ఖాళీలు ఇతరులచే భర్తీ చేయబడును.

4. ఎన్నుకొనబడిన అభ్యర్థులు ప్రథమమున తాత్కాలికముగ నుండి, వారి పని తృప్తికరమైనచో తర్వాత గ్రేడులలో ఉద్యోగము స్థిరపరచబడును. స్థిరపరచిన తర్వాత వారికి గజెటెడ్ ఉద్యోగాలకు అర్హతలు కలవు.

5. కావలసిన అర్హత మరియు అనుభవము: (i) గుర్తించబడిన యూనివర్సిటీలో ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్‌నందు గ్రాడ్యుయేటుగా నుండి కనీసము 3 సం॥ల అనుభవముండవలెను.

(ii) అభ్యర్థులకు క్రింద తెలిపిన వాటిలో ప్రత్యక్షానుభవ ముండవలెను. ఇన్‌స్టలేషన్, హెచ్. టి; ఎల్. టి. ఓవర్ హెడ్‌లైనులు, అండర్ గ్రౌండ్ కేబిల్స్, ట్రాన్స్‌ఫార్మర్సు; స్విచ్ గియర్సు; హౌస్ వైరింగ్, మెయింటెనెన్సు మరియు టెస్టింగ్; పవర్ స్టేషన్స్, ఎలెక్ట్రికల్‌ప్లాంట్, మెషినరీ మెయింటెనెన్స్ మరియు సర్వీసింగ్.

(iii) పెద్ద ఫాక్టరీలో లేక పరిశ్రమలు జరుగు సంస్థలో లేక ఎలెక్ట్రికల్ ట్రాన్సులో జవాబుదారీ హోదాలో పని చేయువారికి ప్రాధాన్యత కలదు.

6. అభ్యర్థులు 1-5-40 కి తర్వాత గాని మరియు 1-5-28 కి ముందుగా పుట్టియుండరాదు. గరిష్ట వయోపరిధి సడలింపులు (ఎ) ప్రత్యేక అర్హతలు మరియు లేక అనుభవము గలవారికి 5 సం॥లు (బి) రైల్వే ఉద్యోగులకు 5 సం॥లు (సి) షెడ్యూల్డు కులము/షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకు ఫ్రెంచి మీడియం ద్వారా విద్య నభ్యసించి పూర్వ ఫ్రెంచి స్థావరమందలి వారికి 5 సం॥ (డి) పాకిస్తాన్‌కు చెందిన సినలైనకాందిశీకుల స్వతంత్రత పొందని జమ్ము, కాశ్మీరు వాసులకు, మరియు రిజర్వుమ్లకు 40 సం॥ (ఇ) భారత పౌరులుగనుండి సిలోన్‌నుండి పంబడినవారు మరియు (ఎఫ్) యుద్ధమలో పని చేసినవారు తాము యుద్ధమలో పని చేసిన తర్వాత మిలిటరి సర్వీసు చేసిన కాలము సదరు వయోపరిమితిలో సడలింపులు చూపబడును.

(7) ముఖ్యమైన రైల్వే స్టేషన్లకు రు 1/-(సినలైన కాందిశీకులు, షెడ్యూల్డ్ కులము మరియు తెగలవారికి 0-25 న.పై.) చెల్లించి ఏ రైల్వే సర్వీసు కమిషన్‌కు చెందిన నిర్ణీత ఫారములయందైనను ఇంగ్లీషులో సక్రమముగ పూర్తి చేసిన దరఖాస్తులను చీఫ్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్, ఆగ్నేయరైల్వే, గార్డెన్ రీచ్, కలకత్తా-43 వారికి 31-5-63 న తేదీ సా॥ 5-30 గంటలకుగాని, అంతకు ముందుగాగాని పంపవలెను: దరఖాస్తులు పంపకమునుపటి

మానవప్రతిష్ఠను, సౌభ్రాతృతను మహితగానంచేసిన మహాకవి

గురజాడ అప్పారావు శతజయంతి సభలో రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ జోహార్లు

ఢిల్లీ ఆంధ్ర ప్రముఖుల ప్రసంగాలు

న్యూఢిల్లీ, మే 5:

మానవుని ప్రతిష్ఠను యినుమడింపజేయటానికి మానవ సౌభ్రాతృతను పెంపొందింపజేయటానికి మహాకవి గురజాడ అప్పారావు అకుంఠిత దీక్షతో కృషిచేశారని గురజాడ శతజయంతి ఉత్సవాలకు అధ్యక్షతవహిస్తూ రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ జోహార్లు అర్పించారు.

పాంథికజీవనం మహా 'అల్లరి' కల్లోలంగా ఉన్న సమయంలో తన ఆశయాలను చాటిచెప్పటానికి గురజాడ నడ కలాన్ని అమోఘంగా నడిపించారని ఆయన చెప్పారు.

రాజధానినగరంలో సుమారు ఒకడజను సాంస్కృతిక విద్యాసంస్థల సమిష్టి ఆధ్వర్యంలో ఈ శతజయంతి ఉత్సవాలు ఏర్పాటు చేయబడ్డాయి.

"తన కారంనాటి బాల్యవివాహాలు, తదితర దురాచారాలను నిశితంగా విమర్శిస్తూ మహాకవి అనేక రచనలు చేశారు. కులమత విచ్ఛేదాలనే అవరోధాలకింద అణగారిపోయిన దేశప్రజలనుద్ధరణకు కంకణం కట్టుకున్న మనీషి ఆయన" అని రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ అన్నారు.

సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు, తమ స్వాగతోపన్యాసంలో మహాకవి ఒక విప్లవవాదిగా ఆవిర్భవించారు. గురజాడ సూటిఅయిన తెలుగుశైలిని నుడికారాన్ని అనుసరించారు. ఆయన రచనలలో ద్యోతకమయ్యే ఆయన సంస్కరణాభిలాష సమాజంలో కొప్పు సంచలనాన్ని తీసుకవచ్చింది. ఆయన రచనలలోని కొన్ని పాత్రలు వాడుకరాలైనాయి." అని శ్రీ సుబ్బారావు పేర్కొన్నారు.

తరువాత సాహిత్య అకాడమీకి చెందిన డా. ప్రభాకర్‌కుచ్చే మాట్లాడుతూ మహాకవి యొక్క అంతర్జాతీయ భావాలను ప్రస్తావించారు. తెలుగు వాఙ్మయంలో గురజాడ 'తొలి వాస్తవిక రచయిత' అన్నారు. జాతీయ కవిగా భారతీయ సాహిత్యానికి ఆయన గొప్పసేవ చేశారని డా. కుచ్చే చెప్పారు.

సీమాంధ్ర ప్రముఖ ఉర్దూ రచయిత శ్రీ సజ్జాద్ జహీర్ ప్రసంగిస్తూ మహాకవి, సమాజాన్ని మూఢాచారాలనుంచి విముక్తి చేయటానికి ఉద్భవించిన భారత సంస్కర్తల కోవలో నివారుగా కీర్తించారు.

మానవ్యభావయొక్క లోతులను మథించిన గురుజాడయొక్క అద్భుత ఆవగాహనా శక్తిని డా. మారి భగవంతం (ఆంధ్ర విద్యా సంఘం) పార్లమెంటు సభ్యుడు శ్రీ వి. ఆర్. నార్లు కీర్తించారు.

సామాన్య మానవుని పరిభాషలో తన రచనలు సాగించి తెలుగు భాషకుగురజాడ గొప్పసేవ చేశారని, సాంఘిక కార్యకర్త శ్రీమతి కా మే శ్వరమ్మ కుప్పుస్వామి చెప్పారు. ప్రజల ఆలోచన పంథాలోనే విప్లవం తెచ్చారన్నారు.

మహాకవి నిజమైన జాతీయ కవిగా పార్లమెంటు సభ్యుడు డా. బూర్గుల రామకృష్ణరావు పేర్కొన్నారు. ఆయన తన పరిసరాలను అధిగమించి ఎంతో దూరదృష్టితో విషయ వివేచన చేశారని ఆయన చెప్పారు.

గురజాడ శతజయంతి ఉత్సవాల సందర్భంలో తయారుచేయబడిన ఒక స్మారక సంచికను విడుదలచేసి దాని ప్రతి నొకదానిని రాష్ట్రపతికి సమర్పించారు.

ఉదయం డా. బూర్గుల రామకృష్ణరావు అధ్యక్షతన సాహిత్యగోష్ఠి జరిగింది. ఢిల్లీ వీధి కమిషనర్ శ్రీ భగవాన్ సహాయ్ దీనిని ప్రారంభించారు.

బెల్గ్రేడ్‌లో రస్క్ పోపోవిక్‌తో చర్చలు

బెల్గ్రేడ్, మే 4: యుగోస్లావియా—అమెరికా మైత్రిని పెంపొందించవలసిన అవసరాన్ని నేడు అమెరికా దేశీయ సంగమంత్రి శ్రీ డీన్ రస్క్ యుగోస్లావ్ విదేశాంగమంత్రి శ్రీ కోకా పోపోవిక్‌కు నొక్కిచెప్పినట్టు ఒక అమెరికన్ వర్గంద్వారా తెలుస్తున్నది.

వారు శ్రీ పోపోవిక్‌తో సుమారు 1½ గంటలసేపు చర్చించారు. శ్రీ రస్క్ అంకారా, కరాచీలను సందర్శించి తిరుగు ప్రయాణంలో న్యూఢిల్లీనుండి ఇచటికొచ్చారు.

శ్రీ పోపోవిక్‌తో చర్చలు ముగిశాక వారు అధ్యక్షుడు, శ్రీ టిటోతో సంప్రతింపులు జరపటానికి వెళ్లారు.

గ్రామీణ స్వచ్ఛంద సేవాదళ శిక్షణ శిబిరము

అమలాపురం, మే 3: తాళ్లరేవు పంచాయతి సమితిలో బ్లాకు స్థాయిలో తాళ్లరేవులో ఏప్రిల్ 20 నుండి 26 వ తేదీవరకు గ్రామీణ స్వచ్ఛంద సేవాదళ శిక్షణ శిబిరము నిర్వహించబడినది. వ్యవసాయము, పశుపోషణ, పంచాయతీలు, సహకారము, పరిశుభ్రత, రహదారులు, నీరు, వ్యాయామ విద్య, ప్రథమచికిత్స, కుటుంబ నియంత్రణ సరళకాలక్షేపం తదితర పెక్కున విధ కార్యక్రమాలు అనుదినం జరిపేందుకు రూపొందించి, పథకాలను గూర్చి జట్టు జట్టుగా కూర్చొని చర్చించడమైనది. గ్రామ పంచాయతీల అధ్యక్షులకు సమితికి చెందిన అన్ని గ్రామాల స్వచ్ఛంద సేవాదళం దళపతికి శిక్షణ యివ్వడమైనది. ఈ శిక్షణ శిబిరానికి తాళ్లరేవు బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరు ప్రోత్సాహం చేశారు. వివరితోలను తాళ్లరేవు సమితి అభివృద్ధి అధికారులూ, శిక్షణ పొందినవారి గ్రామాభ్యున్నతికి కృషిచేయవలసిన అగత్యాన్ని పేర్కొని వక్కాణించారు (సం. వి.)

నవసమాజంలో తారతమ్యాలు

ఆర్థిక సాంఘిక రంగాల్లో నిర్మూలనపై నెహ్రూ

న్యూఢిల్లీ, మే 5: ప్రజాస్వామిక దేశంలోను, సామ్యవాద వ్యవస్థలోను ఆర్థిక, సాంఘిక వ్యత్యాసాలు కొనసాగరాదని భారత ప్రధాని శ్రీ నెహ్రూ వేడిక్కడ వక్కాణించారు.

హరిజన సేవకసంఘం స్థాపకులు ఠక్కర్ బాపా విగ్రహావిష్కరణ మహోత్సవం జరుపుతూ యావన్మంది ప్రజలను ఆర్థికంగా, సాంఘికంగా ఒకే ప్రమాణానికి తీసుకొనిరావడం కష్టమే అయినా సామ్యవాద వ్యవస్థలో ఆ వ్యత్యాసాలను సాధ్యమైనంతగా తగ్గించ ప్రయత్నించడం మంచిదన్నారు.

"పేదలైనందువల్ల, తక్కువ కులస్థులైనందువల్ల బాధలకు గురికాబడేవారు యింకావుంటే స్వరాజ్యం సార్థకం కాజాలదన్నారు.

హరిజనులు మునుపటికంటె ఇప్పుడు గౌరవమర్యాదలతో చూడబడుతున్నారని, ఏమైనా ఉన్నత కులస్థులలో హృదయ పరివర్తనం జరిగితే పారిజాతోద్యదయం పూర్తి కాదన్నారు. కులతత్వాలకాలం తీరిందన్నారు. హరిజనుల స్వీయక్షేమంపై తమ ఆలోచనను పెంచుకోవాలని సలహాయిచ్చారు.

మద్రాసు రాష్ట్ర ఉపఎన్నికలు

అభ్యర్థుల నిరయం

న్యూఢిల్లీ, మే 5: మద్రాసురాష్ట్రానికి శాసనసభ ఉపఎన్నికలకు కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీబోర్డు కాంగ్రెసు అభ్యర్థులుగా శ్రీ ఏ. టి. పి. పి. సుందరవేల్, శ్రీ టి. ఎస్. భక్తవచలం నిర్ణయించినట్లు నేడు అఖిల భారత కాంగ్రెసు సంఘం ప్రకటించింది.

శ్రీ సుందరవేలు బోడినాయకనూర్ నియోజకవర్గంనుండి, శ్రీ భక్తవచలం తిరువణ్ణామలై శాసనసభ నియోజకవర్గంనుండి పోటీ చేస్తారు.

లావోస్ పరిస్థితిపై చైనా ఆందోళన

వాంటెన్, మే 5: లావోస్ ఎగువప్రాంతాలు చైనా, కంబోడియాలు ఆందోళన వ్యక్తం చేశాయి. చైనా అధ్యక్షుడు శ్రీ షా వొచ్చి, కంబోడియా అధినేత శ్రీ సీహనూక్‌లు తమ సమిష్టి ప్రకటనలో ఈ ఆందోళనను అభివ్యక్తం చేశారు.

గోవా, హాస్టళ్ల దగ్గర రెండు ఉక్కు కర్మాగారాలు

ఏర్పాటుకు మైసూరు ప్రభుత్వం విజ్ఞప్తి

(స్వకీయ విలేకరి)

బెంగుళూరు, మే 6: మైసూరులో హాస్టల్ దగ్గర ఒక ఉక్కు కర్మాగారం, గోవా సమీపంలో మరొక ఉక్కు కర్మాగారం నెలకొల్పాలని మైసూరు ప్రభుత్వం సూచించిందని ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప గతశనివారంరాత్రి యిక్కడ పత్రికావిలేఖరులకు చెప్పారు.

హాస్టల్ దగ్గర ఉక్కు కర్మాగారం 4 వ ప్రణాళికా కాలంలో నెలకొల్పబడవచ్చు. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం సలహాదారు శ్రీ దస్తూర్ ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప, పరిశ్రమల మంత్రి శ్రీ కె. మల్లప్పగార్తో చర్చలు జరిపారు.

కేంద్రప్రభుత్వం లైసెన్సు మంజూరుచేసిన తరువాత మూడవ ప్రణాళికా కాలంలో మైసూరు రాష్ట్రంలో అల్యూమినియం కర్మాగారం నెలకొల్పబడుతుందని, మైసూరు రాష్ట్రంలో చక్కెర ఫాక్టరీల విస్తరణ సత్వరమే కేంద్రము ఆమోదించడమేగాక సహకార రంగంలో మరో మూడు పంచదార ఫాక్టరీలు స్థాపనకు అనుమతించిందని శ్రీ నిజలింగప్ప చెప్పారు. బెంగుళూరులో విమాన కర్మాగారం నెలకొల్పడానికి కేంద్రప్రభుత్వం 10 మిలియన్ రూపాయల నిమ్మల్‌ను ఇత్తడి చేసే రెండు పీసెల్ జనరేటింగ్ సెట్లు త్వరలో నెలకొల్పబడుతాయని తెలిసింది.

"మరమగ్గాలకు లైసెన్సులు ఇవ్వవద్దు"

రాష్ట్ర ప్రభుత్వానికి జనసంఘం విజ్ఞప్తి

మచిలీపట్నం, మే 6. రాష్ట్రములో మరమగ్గాల ప్రవేశపెట్టడము వలన చేనేత పనివారలకు విపత్కరంగా వుంటుందని, గనుక మరమగ్గాలకు లైసెన్సులు జారీ చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ, నిన్న ఆంధ్ర ప్రదేశ్ జనసంఘం 6 వ వార్షిక మహాసభ తీర్మానించింది.

బియ్యము, తదితర ఆహార ధాన్యాలపై రెండు పాయింట్ల అమ్మకం పన్ను విధింపుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనకు మహాసభ నిరాకరిస్తూ వెల్లడించింది. ఈ విషయాన్ని పునరాలోచించ వలసిందిగాను నివేదించుకున్నారు. ధరలు 40 వేలకు పెరగవలసిందిగాను రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానము చేయబడినది.

ఈ అత్యవసర పరిస్థితి సమయంలో దేశప్రజలను, ఆలీన, విలీన విధానాలను బలపరచే వారుగా రెండువర్గాలుగా విడదీసే విధానాన్ని అధికార పక్షం అవలంబిస్తున్నదని జనసంఘము 6 వ వార్షిక మహాసభ పేర్కొన్నది. దేశంలోని జాతీయ శక్తులన్నీ అల్ప విభేదాలను విడనాడి దేశ గౌరవాన్ని, ప్రాదేశిక సమగ్రతను రక్షించుటకు ఏకం కావాలని కోరింది.

అమెరికా నిపుణుడు డా॥ ఇ. వెర్నాన్‌రస్ వాయుకత్వంక్రింద హెబ్బాల్ వ్యవసాయ కళాశాల (మైసూరు) బృందం జరిపిన ప్రదర్శనల ఫలితంగా మెట్ట భూములలో రాగి వ్యవసాయానికి రసాయనిక ఎరువుల వాడకం పెరిగింది. ఉత్తర బెంగుళూరులో దసరా పాళీ వద్ద ఒక ప్రదర్శన అవతరం 70 మంది గ్రామీణులు ఒక్కరోజున 10 బస్తాల రసాయనిక ఎరువుల మిశ్రమం, ఆరు బస్తాల అమోనియం సల్ఫేట్, రెండు బస్తాల సూపర్‌ఫాస్ఫేట్ కొనుక్కుపోయారు.

యువజనులకు మార్గదర్శకంగా ఉండేట్లు విద్యావిధానంలో సంస్కరణలు

ధైర్యంతో పరీక్షా పద్ధతిని మార్చాలని శ్రీ మాలి సూచన

పాచ్‌మారీలో కేంద్ర విద్యాసలహా మండలి సమావేశం

పాచ్‌మారీ, మే 6

విద్యావిధానం యువజనులకు లక్ష్యం నిర్దేశించి, మార్గదర్శకం కావాలనీ, దానివల్ల వారు సంకుచితమూ, స్వార్థపూరితమూ అయిన ప్రయోజనాలను విస్మరిస్తుతమూ, ఉన్నటము అయిన జాతినంక్షేమంకోసం విడనాడటం నేర్చుకోవచ్చునని కేంద్ర విద్యామంత్రి డా॥ కె. ఎల్. శ్రీమాలి నేడు ఇక్కడ ఉద్ఘాటించారు.

"విద్యార్థులను యథేచ్ఛగా విడిచిపెట్టే విధానాన్ని మనం అనుసరించలేకు" అని వారు నుస్పష్టంచేశారు.

కేంద్ర విద్యా సలహామండలి 13 వ సమావేశానికి అధ్యక్షతవహిస్తూ డా॥ శ్రీమాలి ఈ మాటలు చెప్పారు.

విద్యామంత్రి తమ ప్రసంగంలో చైనా యుద్ధ దురాక్రమణ సంగతి ప్రస్తావించి, దేశరక్షణశక్తిని అభివృద్ధిపరచటంలో విద్యావ్యవస్థ ముఖ్యమైనపాత్ర నిర్వహించవలసి ఉన్నదన్నారు. "దేశంలో అత్యవసరపరిస్థితి ఏర్పడిన దరిమిలా ప్రజలు వ్యవహరించిన తీరు చూస్తే, భారతదేశ హృదయం దృఢంగా ఉన్నదనీ, క్లిష్ట పరిస్థితి వచ్చినప్పుడు జనమంతా ఒక్కమనిషిలాగ లేచి నిలబడగలరనీ వుష్మమైంది. అయితే దీనివల్ల ప్రమత్తత పనికిరాదు. విచ్ఛిన్నకరశక్తులు దేశసమైక్యతను భగ్నంచెయ్యడానికి నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నాయి" అని ఆయన అన్నారు.

మన జీవన విధానానికి, జాతీయ, సామాజికవ్యవస్థలకు చైనావల్ల ఇంకా కొంతకాలం పాటు ప్రమాదం ఉండవచ్చునని చెబుతూ డా. శ్రీమాలి ఇంకా ఇలా అన్నారు: "ఏభిన్న రాజకీయ, సామాజికవ్యవస్థలు సహజీవనం సాగించవచ్చునన్న విశ్వాసం కర్యూనిస్టు చైనాకు లేదు. దానివల్ల మన వ్యవస్థలకు విఘాతాలకు మాత్రమేకాక మన మనగడకే పెద్ద నవాల దాపురించింది. ఈ ప్రమాదాన్ని తగ్గించి అంచనావెయ్యటం పెద్ద పొరపాటు.

"ఈ క్లిష్టపరిస్థితులో విద్యావ్యవస్థ రానున్న కొన్ని సంవత్సరాలలో అతి ముఖ్యమైన పవిత్ర విధి నిర్వహించవలసి ఉంటుంది. అది మన జాతి సమైక్యతను పటిష్టంచెయ్యాలి. అ పని దానంతట అదే జరిగిపోతుందని భావించేటట్లు లేదు. మన సామ్యవాద ప్రజాస్వామ్యానికి ఆధారభూతమైన నైతిక, ఆధ్యాత్మిక విలువలలో దృఢమైన విశ్వాసం కలిగించాలి. ఈ విలువలపట్ల మనం తటస్థవైఖరి అని సరించే వీలులేదు. విద్యావిధానం యువజనులకు లక్ష్యం నిర్దేశించి, మార్గదర్శకం కావాలి. అప్పుడే మనం ఈ సవాలును ఎదుర్కోగలుగుతాము."

ప్రభుత్వ చర్యలు

ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రస్తావించి, పాఠశాలలోనూ, విశ్వవిద్యాలయాలలోనూ చదువుతున్న విద్యార్థులందరికీ వర్తించేట్లుగా జాతీయ క్రమశిక్షణ పథకాన్ని, విద్యార్థి సైనిక దళాలను నిస్తరించటం జరుగుతోందని డా॥ శ్రీమాలి తెల్పారు. పాఠశాలలరక్షణ దళాల కార్యక్రమం రూపొందించబడిందనీ, అది వచ్చే దిగా సంవత్సరంనుంచి అమలు కాగలదని ఆశిస్తున్నామనీ చెప్పారు.

ప్రాథమికదశలో విద్యా సదుపాయాలను అభివృద్ధి పరచవలసిన తృతీయ పంచవర్ష ప్రణాళికలో తలపెట్టిన పాఠశాల విద్యా కార్యక్రమాలన్నిటిలోనూ బ్రహ్మాండమైనదని ఆయన తెలియజేశారు. అయితే దురదృష్టవశాత్తు ఆర్థికవనరు పరిస్థితి చాలాలంగా కొన్ని రాష్ట్రాలలో ఈ కార్యక్రమానికి అంతరాయం కలిగిందనీ, ఆ రాష్ట్రాలు ఈ నీడు అవసరమైన కేటాయింపులు చేయలేకపోయాయనీ చెప్పారు. ఈ సందర్భంలో కేంద్ర విద్యాశాఖ ప్రణాళికా సంఘంతో సంతనాలు సాగిస్తోందనీ, ప్రాథమిక విద్యా కార్యక్రమం కుంటుపడకుండ కొనసాగే నిమిత్తం అదనపు నిధులు సమకూర్చాలని విజ్ఞప్తి చేసిందనీ వివరించారు.

"మా ప్రయత్నాలు ఎంతవరకూ విజయవంత మవుతాయో నేను చెప్పలేను. అయితే ఈనాడు రెండుషిఫ్టుల పద్ధతిని ప్రవేశపెట్టటం, సెలవులు తగ్గించటం, ఉపాధ్యాయుల పనిభారం పెంచటం వంటి చర్యలు తీసుకోవలసిందనీ, ఎట్టి పరిస్థితులలోనూ, ప్రాథమిక విద్యాసౌకర్యాలు అభివృద్ధిని అడ్డగించ వద్దనీ నేను మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఒకతరం జనాన్ని యావన్మందినీ విద్యాగంధం లేనివారుగా చెయ్యటం మన భవిష్యత్తుకే ప్రమాదం. దేశరక్షణను పటిష్టంచెయ్యాలన్న దృష్టితో చూచిన విద్యా కార్యక్రమం ముఖ్యమైనదనిగా కనిపిస్తుంది.

వివిధ దశలలో ఉన్న విద్యార్థుల సంఖ్య వివరాలు తెల్పుతూ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికాంతానికి సెకండరీ, హయ్యర్ సెకండరీ దశలలో 28.43 లక్షల మంది పిల్లలు కలరని మంత్రి చెప్పారు. ఈ సంఖ్య గత సంవత్సరానికి 30.50 లక్షలకు పెరిగిందనీ, తృతీయ ప్రణాళిక పరమావధియ్యే నాటికి 45.56 లక్షలకు పెరుగుతుందని అంచనా వెయ్యటం జరిగిందనీ వివరించారు.

ప్రాథమిక దశలో విద్యా సదుపాయాలను విస్తృత పరచటం వల్లనే ఈ అభివృద్ధి సాధ్యమైందని తెలియజేశారు.

విశ్వవిద్యాలయ దశలో ద్వితీయ పంచవర్ష ప్రణాళికాంతానికి 8,83000 మంది విద్యార్థులు ఉన్నారు. 1961-62 లో విశ్వవిద్యాలయాలలోనూ, కళాశాలల్లోనూ ఉన్న విద్యార్థుల సంఖ్య 11,55,380. అంటే అంతకు మునుపు సంవత్సరంలో కంటె 1,07,532 మంది ఎక్కువన్నమాట. ఇది దాదాపు 10 శాతం అభివృద్ధి.

"వ్యవసాయ విద్యారంగంలో అత్యధిక అభివృద్ధి కనిపించింది. ఇంజనీరింగ్, వైద్యం, ఉపాధ్యాయ శిక్షణరంగాల వరుసగా ఆతరువాతే స్థానాలు ఆక్రమించాయి.

"పోస్టు గ్రాడ్యుయేట్, పరిశోధనా స్థాయిలోకూడా విద్యార్థుల సంఖ్య పెరిగింది.

విద్యా విధానంలో లోపాలు

విద్యా విధానంలోకం లోపాలను పేర్కొంటూ, "మనకున్న పరిమిత సాధనాలతో గరిష్ఠ ప్రయోజనాలు సాధించే విధానాన్ని తొలగించాలని విద్యామంత్రి మాచించారు. దేశం మొత్తంమీద సెకండరీ, హయ్యర్ సెకండరీ దశలలో నూటికి 50-60 మంది విద్యార్థులు మాత్రమే కృతార్థులవుతున్నారని ఆయన చెప్పారు. "దీని అర్థం పిల్లల విద్యకోసం మనం వినియోగిస్తున్న సాధన సంపత్తిలో 40% మొదలుకొని 50% వరకూ వృథా అవుతున్నదన్నమాట. ఇందులో వివిధరాష్ట్రాల మధ్య లేదాలు ఉంటున్నాయి. కాని ఒకటిరెండు రాష్ట్రాలలో 65% 70% వరకూ కూడా వృథా అవుతోంది.

"విద్యారంగంలో ఇలాంటి దుబారా క్షంతవ్యంకాదని నా అభిప్రాయం. దానిని నిర్మూలించేందుకు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలి. పాఠశాలలోనూ కళాశాలలోనూ ఇలాంటి దుబారా జరుగుతున్నదంటే అందుకు ఉపాధ్యాయులే పూర్తిగా బాధ్యత వహించవలసి ఉంటుంది. ఈ సందర్భంలో విద్యాశాఖాధికారుల, విశ్వవిద్యాల అధికారుల అంతరాత్మను జాగృతంచేసి, ఈ దుబారాను నిర్మూలించటంలో వారి సహకారం పొందాలి. పరీక్షా విధానం లోపభూయిష్టంగాఉంటే, దానిస్థానంలో ఉత్తమమైన దానిని ప్రవేశపెట్టటానికి సాహసించి తగుచర్యలు తీసుకోవాలి. అందుకు కావలసిన సుశిక్షితులైన సిబ్బంది మనకు సమృద్ధిగా ఉన్నారు. బోధన ఉపాధ్యాయుల ప్రధాన కర్తవ్యం. కృతార్థులు కాలేని విద్యార్థులసంఖ్య ఇంత ఎక్కువగా ఉన్నప్పుడు అది తమ పొరపాటేనని వారు గుర్తించాలి. కృతనిశ్చయంతో వ్యవహరించి విద్యారంగంలో పాడుకుపోయిన ఈ కుళ్లును తొలగించాలి." అని డా॥ శ్రీమాలి విశదంచేశారు.

పాశ్చాత్యరాజ్యాలనుంచి సైనికసహాయం తథ్యం

కాశ్మీర్‌తో ముడిలేదని నెహ్రూ వెల్లడి: మతదృష్టితో పరిష్కారం జరగదని ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మే 5:

భారత ప్రధాని శ్రీ నెహ్రూ ఢిల్లీలో నివసిస్తున్న కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ గత రెండు రోజులలోను అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్‌తోను, బ్రిటిష్ కామన్ వెల్త్‌సంబంధాలమంత్రి శ్రీ డంకన్ శాండీస్‌తోను జరిపిన చర్చలను సమీక్షించి బ్రిటన్, అమెరికాలనుంచి సైనిక సహాయం రాగిలదనే నమ్మకం తనకు కుదిరిందని, అయితే ఎప్పుడు ఎంత సహాయం చెయ్యాలన్నది యింకా నిర్ణయం కావలసివున్నదని అన్నారు.

కాశ్మీర్‌సమస్యను సైనికసహాయంతో ముడిపెట్టడానికి శ్రీ రస్క్‌కాని, శ్రీ శాండీస్‌కాని ప్రయత్నించలేదని కూడా శ్రీనెహ్రూ తెలియజేశారట.

చైనీయులు ఇప్పట్లో భారత్‌పై దాడిచేసే సూచనలేదని బ్రిటిష్, అమెరికన్‌నాయకులు అభిప్రాయపడినట్లు వెల్లడించారు.

రక్షణ పటిమవృద్ధి కృషిబంధం రాక

భారతరక్షణ, ఆర్థికసమన్వయశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. భూతలింగం నాయకత్వానకల భారత్ ప్రతినిధివర్గం అమెరికా, బ్రిటన్‌ల సందర్శించి ఢిల్లీ తిరిగివచ్చింది.

నౌకా, పదాతి, వైమానికదళ ఉన్నతాధికారులకల ఈ ప్రతినిధివర్గం ఈ మాస మధ్యలో మంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి ఆయుధసేకరణపై సంప్రతింపులు కొనసాగించేందుకు మార్గమేర్పరచింది.

ఢిల్లీ తిరిగిరాగానే శ్రీ భూతలింగం శ్రీ కృష్ణమాచారిని కలుసుకొని తను జరిపిన సంభాషణల వర్గసారాన్ని వివేదించారు.

సర్బీతో సంభాషణలు

చైనా-భారత్ సరిహద్దుసమస్య తాజాపరిస్థితిని, శ్రీ ఆలీసర్బీతో తాను జరిపిన సంభాషణల సర్వసారాన్ని కూడా శ్రీనెహ్రూ కాంగ్రెస్ కార్యవర్గసభ్యులకు తెలియజేశారు.

కాశ్మీర్‌సమస్యా పరిష్కారం విషయంలో భారత్ మతాతీతక్షణాన్ని నిర్దేశించబోదని కూడా ప్రధాని సువిదితంచేశారట.

అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య గతరాత్రి పాట్నానుంచి తిరిగి వచ్చారు. పై సమావేశంలో ఆయన పాల్గొన్నారు కూడా.

బెలాతో నాసర్ మంతనాలు

ఆల్జియర్స్, మే 5: ఆల్జీరియా ప్రధాని బెన్‌బెల్లాతో ఆరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్ మంతనాలు జరిపారు అరబ్ సామ్యవాదాన్ని గురించి ఈ మంతనాలు జరిగినట్లు తెలుస్తున్నది.

ఋణము పొందండి

రు. 250నుండి10000 వరకు పెండ్లి,వ్యాపారం, ఇల్లు, కారు, స్కూటర్ వగైరాలుపొందుటకు స్వంతపూచీపై సులభ నెలవాయిదాల్లో తేలికగా చెల్లించు షరతుపై పొందండి. ప్రిస్పెక్టస్ ఉచితము. వేడే ఇంగ్లీసు లేక హిందీలో వ్రాయండి. Kuber Finance (P) Ltd., (K-44) AMRITSAR-5.

కావలెను

ఫాతిమా కాన్‌వెంట్ మల్టీపర్పస్ హయ్యర్ సెకండరీ స్కూలు, కాజీపేట, వరంగల్ (ఎ.పి.)

పై పాఠశాలలో పనిచేయుటకు (లెయిటింగు పొందియున్న అర్హులు), మేథమేటిక్స్, సైన్స్ పట్టభద్రులు, మెట్రిక్యులేట్స్, హిందీ పండిట్, పి. టి. ఇన్‌స్ట్రక్టరెస్ కావలెను. స్త్రీలే దరఖాస్తుచేయవలెను. తెలుగు, ఇంగ్లీష్ బోధనాభాష. జీతము గవర్నమెంటు స్కేలు ప్రకారము యివ్వబడును. హాస్టల్‌వసతి గలదు. దరఖాస్తులను వెంటనే ప్రిన్సిపాల్‌వకు పంపగోరడమైనది. ప్రిన్సిపాల్.

మీ కుటుంబమునకు ప్రతి రోజు విందు చేయండి

డబుల్ రిఫైన్డ్
ఎడిబిల్ ఆయిల్
కారానికీ తీపికి కూడా వాడవచ్చు
ఆరోగ్యకరమైనది ... శక్తిని కలుగచేయునది
విటమిన్ ఎ & డి కలిగియున్న
శుచికరముగా ప్యాక్ చేయబడ్డ
పీ వాడమైన సైజులలో దొరకును
OK బహుమతి కూపను చేర్చండి
ది ఈస్ట్ ఏషియాటిక్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు-1.
EP-EAC 10

అనేకమంది దగ్గర వున్నది
అసంఖ్యాకులు కావాలనుకొనే క్రొత్తనమూనా
16" ఏ. సి. ఓరియంట్ ఆల్‌వర్సస్ పంకా
తేలిగ్గా, దృఢంగావుంది. తక్కువ కరెంటు అర్హమయ్యేది, తక్కువ ధరలో ఓరియంట్ ఆల్‌వర్సస్ పంకా టేబిల్ లేక సీలింగ్ పంకాలాగు. గోడకు బ్రాకెట్ పంకావలె లేక ఏర్పడ్డ్యులేటరువలె వాడుకొనుటకు వీలైనది ఇవ్వబడు
* క్రొత్త ప్రొపెల్లర్ టైపు బ్లేడ్లతో
* క్రొత్త సెంటర్ రింగుతో
* క్రొత్త క్రోమియం ప్లేటెడ్‌బాడీతో లభిస్తోంది
సులభ వాయిదాల పద్ధతినికూడా కొనుక్కోవచ్చును.
ధర రు. 77/-లు
పరిశీలనకు పత్రికా రెఫరెన్సుతో వెంటనే లభిస్తుంది
ఎక్కువలో మంతరు. స్థానిక పన్నులు అదనం
రెండేళ్ల గ్యారంటీ
ఓరియంట్ పంకా
ఓరియంట్ జనరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కలకత్తా-11

మీ శిరోజములకు క్రొత్త శోభ
స్వస్తిక్
పెర్ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్
శిరోజములను మృదువుగాను, సొగసుగాను వుంచుతుంది

శిరోజములను మెరపెక్కిస్తూ గా దువ్వి పరమరుతేరో పట్టుకోండి. ఏదమలేంపైన బడి రేపిని వుంచి శిరోజములను పైకి సవరదీసి బడిపైపుకు పరిపెట్టి చుట్టగాచుట్టి చెదరకుండా పిన్నుతో గుచ్చకలెను. మిగతా శిరోజములను పరిపెట్టి ఆ చుట్ట చుట్టూ బడి పైపుకు చుట్ట పరళను చుట్ట క్రిందకు దోపవలెను.

స్వస్తిక్ హెయిర్ స్టయిల్ 'కల్పన'.

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లి., బొంబాయి

గంటల పంచాంగం

శ్రీశోభకృన్నామసంవత్సరం వైశాఖ శుక్ల చతుర్దశి 1963 సం॥ మే 7 మంగళవారం మం॥ చతుర్దశి రా 8-22; చిత్రా వ 11-46; వర్జ్యం సా॥ 6-3 ల 7-51 కు.

శు॥ పూర్ణిమ మే 8 బుధవారం బు॥ పూర్ణిమ రా 10 53. స్వాతి ఉ 2-42; వర్జ్యం రా. 8-58 ల 10-45 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయః యొవరించిన
పరవర యుప్రియము తన మనంబునకగు దా
నొరులకు నః సేయుకునికి
పరాయణం పరమధర్మపథముల్ కెల్లన్.
(మహాభారతము)

శ్రీశోభకృన్నామసంవత్సరం వైశాఖ శుక్ల చతుర్దశి మంగళవారం

ఆంగ్ల భాష: మార్కుల పద్ధతి

ఇంగ్లీషు భాష విషయమై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి, ప్రభుత్వం విద్యావిధాన సంస్కరణల నిమిత్తంనియమించే సంఘాలు చేస్తున్న సిఫార్సులకు సంబంధం వుండడంలేదు. ప్రభుత్వం ఇంగ్లీషును తక్కువస్థాయి భాషగా పరిగణించాలని చూస్తుంటే, ప్రభుత్వం వేసిన సంఘాలు ముఖ్యంగా ఉన్నత విద్యా ప్రవీణుల సంఘం-ఇంగ్లీషులో ఎక్కువ మార్కులు వస్తేనేగాని విద్యార్థులు పరీక్ష అయినట్లు ప్రకటించేందుకు వీలులేదని, పైచదువులకు పోనియరాదని అంటున్నది. ఈ విధంగా ఇంగ్లీషును ఒకరు వెనుకకు, మరొకరు ముందుకు తోస్తూ వుండడంలో అసలు దేశంలో భాషలస్థాయే అయోమయమైపోయే ప్రమాదం తటస్థమౌతున్నది.

ఈ విషయం అట్లా వుంచి చూసినా ఇప్పుడు ప్రవీణుల సంఘం విశ్వవిద్యాలయాలకు పోయే విద్యార్థులను రెండు రకాలుగా విభజిస్తున్నది. (1) ఇంగ్లీషుతో పైచదువులకు పోదలచినవారు ఒకవర్గం; (2) ప్రాంతీయభాషల్లో పైచదువులు అభ్యసించదలచేవారు ఇంకోవర్గం. ఈ విధంగా కళాశాలలో ఉన్నతవిద్యను అభ్యసించడానికి రెండు పద్ధతులు ప్రవేశపెట్టడం జరుగుతుందన్న మాట. దీన్ని సిద్ధాంత పక్షాన్నం ద్వారా దేశంలో విద్యావిధానాన్ని, దానిఅభివృద్ధినిదెబ్బతీయడానికి చీడపురుగుగానే భావించవలసివుంటుంది. పైచదువును రెండు రకాలుగా అధ్యయనం చేయడం వల్ల ఎటువంటి అవ్యవస్థ దేశంలోను దేశ విద్యార్థులలోనుఏర్పడుతుందో నిపుణులుగాని, వీరి నియమించిన ప్రభుత్వంగాని గుర్తిస్తున్నట్లు కన్పించదు. ఇంగ్లీషులో పైచదువులు అభ్యసించ దలచుకున్న వారిపట్ల ఈ బృందం కొత్త నిబంధనను విధిస్తున్నది. అది ఇంగ్లీషులో పైచదువులకు పోయేవారికి విధిగా ఇంగ్లీషులో 35 శాతం కంటే ఎక్కువ మార్కులు రావాలన్నది; రెండోవర్గం విద్యార్థులకు ఈ నిబంధన వర్తించదు; నిజానికి అవసరంకూడా లేదు. ఎందుచేతనంటే, అట్లా దేశభాషలలో ఉన్నత విద్యను బోధిస్తున్న కళాశాలలు దేశంలో ఇప్పుడు ఒకటి అరా కన్నా ఎక్కువ లేవు. అందువల్ల సర్వేసర్వత్రా పై చదువుకు పోయేవారికి ఈ నిబంధన ఏర్పాటు కావాలనే ఈ నిపుణులబృందం కోరుతున్నట్లు విశదం అవుతున్నది. అంటే విద్యార్థులు పై చదువులకు పోవడం విషయంలోవున్న సమానావకాశాలను ఈ విధంగా నిబంధిస్తున్నారన్నమాట; ఇది ఎంత మాత్రం సముచిత మనిపించుకోదు.

ఇప్పుడు ఒక విద్యార్థికి విశ్వవిద్యాలయాలలో ఏ సైన్సో, ఏ ఆర్థికశాస్త్రమో లేక మరో విషయమో చదువుకోవాలనివున్నా స్కూల్ ఫైనల్ లో ఎక్కువ శాతం మార్కులు రానిపక్షంలో ఈసిఫార్సు మేరకు పై చదువులకు వెళ్లేందుకు వీలు లేదు. ఈ సిఫార్సును ఆమోదిస్తే జరిగే అన్యాయాలలో ఇది చాలా ప్రధానమైంది. ఎందుచేతనంటే ఇంగ్లీషు పరీక్షలో ఇంగ్లీషు, తక్కిన విషయాలకు (సబ్జెక్టులు) సంబంధించిన ఇంగ్లీషు ఒక రకమైనవి కావు. ముఖ్యంగా శాస్త్ర విషయాలకు సంబంధించిన ఇంగ్లీషు వాక్య విన్యాసవైఖరి పూర్తిగా వేరుగా వుంటుంది. అది పట్టుబడాలి అంటే ఆ శాస్త్ర గ్రంథాలను చదువుతూ మననం చేసుకుంటూ వుండాలి; అంతేగాని నూటికి 45 మార్కులు వచ్చినంత మాత్రంచేత అది అలవడుతుందని చెప్పలేము. పైగా ఈ మార్కులు రాకపోయినందువల్ల ఆ భాష అలవడదనీ లేదు.

ఈ నిబంధన అమలు జరిగితే బహుశః విద్యార్థులు తమ ఆశయాలలో దెబ్బతిని పోగల ప్రమాదం ఏర్పడుతుంది. విద్యార్థుల ప్రతిభా విశేషాలు ఒకే స్థాయిలో వుండవు. ఆ ప్రతిభ ఇట్టి మార్కులవల్ల తేలనూ తేలదు. ఒక క్లాసులో మందబుద్ధిగా కన్పించిన విద్యార్థి పై తరగతిలో ప్రతిభావంతుడు కావచ్చు. అదీగాక 35 మార్కులవల్ల 45 మార్కులవల్ల ఉన్నత విద్యాభ్యాసంలో వచ్చే పెద్ద తేడా ఏమీ లేదు. ఈ 10 మార్కుల తేడాతోను పాండిత్యం పెరగదు; ఇప్పటి "నోట్సు" చదువులో చదువుకు మార్కులకు సంబంధం కుదర్చడం ఎట్లాగోకూడా చూసుకోవాలి. పరీక్షలలో ఏ కారణంచేత-అందుకు అనేక కారణాలు వుండవచ్చు-బాగా రాయకపోయినా విద్యార్థి ఈ పద్ధతిని అనుసరిస్తే దెబ్బతింటాడు. కాబట్టి ముందు పరీక్షా పద్ధతి మార్చడానికి పూనుకొని, తర్వాత ఇట్టి సంస్కరణలు, నిజంగా అవి అవసరమైతే, చేసుకోవచ్చు.

కోజ్లోవ్‌కు ప్రమాదస్థితి

పార్టీపదవుల్లో మార్పులు జరిగే అవకాశం

మాస్కో, మే 5: శ్రీ ఫ్రోల్ కొజ్లోవ్ పరిస్థితి విషయంగానే ఉన్నదని వారు కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ కార్యదర్శిపదవికి రాజీనామా కోరకపోవచ్చునని కమ్యూనిస్టు పార్టీ ఉన్నతవర్గాలద్వారా తెలుస్తున్నది. శ్రీకొజ్లోవ్ కు విశ్రాంతం వచ్చినట్టు తెలుస్తున్నది.

ఈ విధంగా జరిగే క్షణంలో మే 28వ తేదీన కేంద్రకమిటీ సిద్ధాంతవిషయాలపై జరిపే సమావేశంలో పాలకవర్గం, పార్టీపదవుల్లో తిరిగి మార్పులు జరగవచ్చునని ఇచట పాశ్చాత్య పరిశీలకులు భావిస్తున్నారు.

నిన్న రాత్రి ఇచట జరిగిన విందులు పాజరైన ప్రముఖ రష్యన్ ప్రతినిధులతో శ్రీ కొజ్లోవ్ అస్వస్థతనుగురించి చర్చించడం అస్వస్థత కారణంగా శ్రీ కృశ్చేవ్ వారసుడిగా వారికున్న అవకాశాలు దూరమౌతున్నాయి. శ్రీ కృశ్చేవ్‌కు వారసుడిగా రాగల మరొక వ్యక్తి ఎవరూ ప్రస్తుతం కనబడటంలేదు.

సంగీత-ద్వారా సాంస్కృతిక సమైక్యత: స్వాతితిరునాళ్ కృషి

వాగ్గేయకారుడని గోపాలరెడ్డి ప్రశంస: తెలుగుతోసహా 7 భాషలో కీర్తన లల్లిన ప్రజ్ఞాశాలి

తిరువేంద్రం, మే 5. సాంస్కృతిక సమైక్యతను పెంపొందించటంలో సంగీతానికుగల విలువనుగుర్తించి కేంద్రసమాచార (బ్రాడ్‌కాస్టింగ్) శాఖమంత్రి, డా. బెజవాడ గోపాలరెడ్డి తిరువాన్కూర్ రాజవాగ్గేయకారుడు మహారాజ స్వాతితిరునాల్ 150 వ జయంతి ఉత్సవాలకు ప్రారంభోత్సవం జరుపుతూ నొక్కివక్కాణించారు

ప్రసంగం సన్నిహితంచేయటంలో సంగీతానికి గల ప్రత్యేక ప్రభావంద్వారా, సాంస్కృతిక సమైక్యతలో దానికి సమున్నత ప్రాధాన్యం ఉన్నదనీ డా. గోపాలరెడ్డి చెప్పారు.

"స్వాతితిరునాల్ విశిష్టతను ఆవలోకించి, నప్పుడున్న సమైక్యతాభావనికిబహుశః యనే యోగపురుషుడేమోనన్న అభిప్రాయం కలుగుతుంది. ఇతరభాషలు అధ్యయనంద్వారా సాంస్కృతిక అవగాహనావసరాన్ని ఈయన దర్శించారు. మహారాజ స్వాతితిరునాల్ అనేక భాషలు నేర్చి వాటిలో సంగీతరచనలు చేశారు. ఇదునిక సదుపాయాలు ఎన్నో ఉన్నప్పటికీ ఈ నాడు ఆరు ఏడు భాషల్లో సంగీతాన్ని గానం చేయగలవని చెప్పగల విద్వాంసుడు ఉత్తరాదినగాని, దక్షిణాదిలోగాని మనకు కనిపించడు. అని కేంద్ర మంత్రి అన్నారు.

ఈ ప్రారంభోత్సవాన్ని తిలకించటానికి అనేకమంది సంగీత ప్రియులు, విశ్వ విద్యాలయంలోని సెనెట్ హాలుకు హాజరైనారు.

మహారాజ స్వాతి తిరునాల్ చిత్రపటాన్ని గూడా డా. గోపాలరెడ్డి ఆవిష్కరించారు. త్రివేండ్రంలోని కేరళ సంగీత నాటక అకాడమీ కార్యాలయంలో దీనిని అలంకరింపజేస్తారు.

ఈ ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి మాట్లాడుతూ స్వాతి తిరునాల్‌ను మహోత్సాహపరుడైన గాయకుడ గాను వాగ్గేయకారకుడుగాను అభివర్ణించారు. ఆయనకృతులు మనస్సును కదలించేంతో మాధుర్యంగా ఉంటాయన్నారు.

స్వాతి తిరునాల్, తెలుగు తమిళము, హిందీ సంస్కృతము, పర్షియన్, అరబిక్ భాషలను తన బాల్యంలోనే అభ్యసించారని గవర్నరు చెప్పారు. ఆయన ఆరుభాషల్లో అపురూపమైన రాగాలలో కీర్తనలు అల్లారన్నారు.

హిందీభాషేతర ప్రాంతాలకు హామీ

శాసనరూపములో వుండాలని రాజాజీ

మద్రాస్, మే 5: అధికారభాష విషయంలో హిందీయేతర ప్రాంతాలకు ప్రధాన మంత్రి ఇచ్చిన హామీ అమలు జరగాలంటే హామీని చేరుస్తూ అటార్నీజనరల్ సలహామేరకు బిల్లు తయారుచేసి కలరా వ్యతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి చెప్పారు.

"ఈ సమస్యపై ఇప్పుడు ఉన్నన్నాళ్లపాటు లాభములేదు. ప్రధానమంత్రి హిందీయేతర ప్రాంతాలవారికి ఇచ్చినహామీ ఎంతవరకు అమలు జరిగిందీ చూడాలి. హామీని అమలు జరుపనందుకు విచారము తెలుపుటకు బదులు వెనుకటా రాజ్యసభలో చట్టములో హామీలు చేర్చడము సాధ్యముగాదని చెప్పారు.

నిజానికైనా హిందీ అధికారభాషగా తప్పదనే వాదమును నేను అంగీకరించను. ఆ ఉద్దేశ్యమువుంటే ఇప్పటినుండి హిందీయేతర ప్రాంతాలపై బలవంతముతప్పదు. ఈ విషయాన్ని ఎవరు గుర్తించకపోవడము దురదృష్టము" అని శ్రీ రాజగోపాలాచారి అన్నారు.

రక్షణ నిధికి రు 25 లక్షలు

కృష్ణాజిల్లా విరాళం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 5: ఏప్రిల్ 27 తో పూర్తయిన వారంవరకు కృష్ణా జిల్లాలో రక్షణనిధికి సమూలైన విరాళాల మొత్తం రు 25,17 006.21. ఇదిగాక 4613.25 గ్రాముల బంగారం 804 గ్రాముల వెండి కూడా విరాళమివ్వబడింది.

రాష్ట్రీయ రెడ్ యూనియన్ కాంగ్రెస్ సమావేశం

హైదరాబాదు, మే 5: ఆంధ్రప్రదేశ్ రెడ్ యూనియన్ కాంగ్రెస్‌సంఘం తృతీయ వార్షిక సమావేశం ఇచట జూన్ 9, 10, 11 తేదీల్లో జరుగుతుంది. సమావేశానికి అఖిల భారత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ డాంగే ప్రారంభోత్సవం జరుపుతారు.

సోషలిస్టుల పిలుపు

అసాధ్యమని ఢిల్లీ చర్చలలో నిర్ణయం

న్యూఢిల్లీ, మే 5: సోషలిస్టు పార్టీలో జరుగుతున్న విలీనీకరణ చర్చలను యిక కొనసాగించరాదని ప్రజా సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం నేడు నిర్ణయించింది. దానివల్ల ఏవిధమైన ప్రయోజనం గాని ఉండబోదని భావించినందువల్ల యీ నిర్ణయానికి వచ్చినట్లు పి. యస్. పి. కార్యవర్గం విశదపరచింది. క్రిందటి మార్చిలో యీ ఉభయ పక్షాల ప్రతి ధులు కుదుర్చుకున్న ఒప్పందాన్ని సోషలిస్టు పార్టీ తోసివుచ్చిందని యీ కార్యవర్గం అభిప్రాయపడ్డది.

ఈ ఉభయపక్షాల మధ్యగల విభేదాంశాలను తోటి జాతీయ కార్యవర్గాలకు వివేదించటానికి ఉభయుల సమిష్టి సమావేశం అంగీకరించి ఉన్నదనీ, యీ విషయాన్ని సోషలిస్టు పార్టీ అధ్యక్షుని దృష్టికి తీసుకొని వెళ్లనట్టి ఆ పార్టీనుంచి ఏ విధమైన సమాధానం రాలేదనీ కార్యవర్గం, తన తీర్మానంలో పేర్కొన్నది.

పైగా, ఉత్తరప్రదేశ్ శాసనసభలో సమైక్య సోషలిస్టుపార్టీని రద్దు చేయటానికి సోషలిస్టుపార్టీ చేసిన యత్నాలు, పి. యస్. పి. కి కలుచుకోట అనదగిన ఫరూకాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలో అభ్యర్థిని పెట్టటానికి ఆ పార్టీ చేసిన నిర్ణయం, సోషలిస్టు సమైక్యతకు జరుగుతున్న కృషి నంతటనీ వమ్ముచేశాయని యీ తీర్మానం పేర్కొన్నది.

సోషలిస్టు అధ్యక్షుడు శ్రీ రాజ్ నారాయణ్, పి. యస్. పి. సంయుక్త కార్యదర్శి శ్రీ ప్రేం భాసీలమధ్య నడిచిన ఉత్తర ప్రత్యుత్తరాలను యిక్కడి పి. యస్. పి కేంద్ర కార్యాలయం నేడు విడుదలచేసింది.

శ్రీ రాజ్ నారాయణ్ ఏప్రిల్ 5న వ్రాసిన లేఖలో భాషపై సోషలిస్టుపార్టీ విధానాలను సమైక్యతకు వీలుగా నియమావళిలో పేర్కొనబడిన రిజర్వేషన్లను ఆమోదించవలసినదిగా కోరుతూ పి. యస్. పి. పై అనేక ఆరోపణలు చేశారు.

శ్రీ ప్రేమ్‌భాసీ ఏప్రిల్ 9 న దీనికి సమాధానం వ్రాస్తూ, ఈ ఆరోపణలన్నిటినీ తిప్పికొట్టారు. మీరు మళ్లీ పాతధోరణికి తిరోగమిస్తున్నట్లు కనిపిస్తుంది" అని గూడ వ్రాశారు.

ఈ సమావేశానికి అధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా, ప్రధానకార్యదర్శి శ్రీ యస్. ఎం. గోరే, శ్రీయుతులు ప్రేమ్‌భాసీ, బసవన్ సిన్హా, యస్. యం. జోషీ, జె. డాసింగ్, యస్. యస్. ద్వివేది, గంగాశరణ్ సిన్హా, పి. వి. కామత్, ముకుట్ బిహారీలాల్, ఎం. యస్. గురుపాదస్వామి, శ్రీమతి శకుంతల శ్రీ పత్వా ప్రభృతులు హాజరైనారు.

శ్రీ మల్కాగోవిందరెడ్డి లాంటి మరికొందరు ప్రత్యేకాహ్వానాలపై యీ సమావేశంలోపాల్గొన్నారు.

అత్యవసర అధికారాల దుర్వినియోగం

అత్యవసర అధికారాలను దుర్వినియోగపరచినా దేశభక్తుల స్వాతంత్ర్యాలను అరికట్టటానికి ఏ ప్రయత్నం యత్నించినా సహించబోమని ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయకార్యవర్గం ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

దేశరక్షణను బలపరచి దురాక్రమణదారులకు తోడ్పడగల పద్ధతిలో జాతీయ వ్యతిరేకశక్తులు పొగిస్తున్న యత్నాలను నిరోధించటానికి యీ అత్యవసర అధికారాలను వినియోగించవలసినదిగా యీ కార్యవర్గం తన తీర్మానంలో కోరింది.

వచ్చేనెల రామరాజ్ రాజధానికి రాక

హైదరాబాదు, మే 5: నుద్రాను రాష్ట్ర ముఖ్యమంత్రి, శ్రీ కామరాజ్ నాడార్ వచ్చేనెల హైదరాబాదుకు వస్తారనుకటున్నారు. ఆ సమయంలో వారు వెనుకబడిన తరగతుల సంక్షేమసంఘ సమావేశంలో ప్రసంగిస్తారు. సమావేశాన్ని ఉచితరీతిని జరిపించటానికి జంట నగరాలలోని వివిధ వెనుకబడిన తరగతుల సంస్థల ప్రతినిధులతో అవ్యవసంఘం ఏర్పాటయింది.

447 మంది యుద్ధ ఖైదీల అప్పగింత

మే 10 వ తేదీన మరో 445 మందిని విడుదల

న్యూఢిల్లీ, మే 5: వీఫా కామెంగ్ డివిజనులోని బుమ్లావద్ద నేటి ఉదయం చైనా రెడ్‌క్రాసు ప్రతినిధులు భారత రెడ్‌క్రాసు ప్రతినిధులకు 447 మంది భారత యుద్ధ ఖైదీలను అప్పగించారు.

వీరిలో 5 గురు ఆఫీసర్లు, 20 మంది జూనియర్ కమీషన్డ్ ఆఫీసర్లు, ఇతర హోదాల వారు 422 మంది ఉన్నారు.

అధికారులపేర్లు కెప్టెన్ ముకుంద్ నాథన్, లెఫ్టినెంట్ గార్ మోహన్‌దాస్, లెఫ్టి. విన్. ఎస్. సల్మాన్, లెఫ్టి. బ్రజేష్, లెఫ్టి. వి. జె. చెరియన్.

ఈ బృందంలో కొంతమంది రోగులు, గాయపడ్డవారు ఉన్నట్టు తొలి సమాచారం తెలుపుతున్నది. వివరాలు తెలియవలసి యున్నది.

మే 10 వ తేదీన చైనా భారత రెడ్‌క్రాస్ ప్రతినిధులకు బుమ్లావద్ద మరో 445 మంది భారత యుద్ధఖైదీలను అప్పగించనున్నట్టు తెలుస్తున్నది.

ఇంతవరకు లభ్యమైన సమాచారాన్నిబట్టి ఈ జట్టులో 9 మంది శవాలు, ఒకరి చితాభస్మం కూడా చేరివున్నట్టు తెలుస్తున్నది. వివరాలింకా తెలియరాలేదు.

ముఖ్య మంత్రికి స్వర్ణోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 5: రాష్ట్ర ముఖ్యమంత్రి, శ్రీ నీలం సంజీవరెడ్డి మే 18 వ తేదీన తిరువతిని సందర్శిస్తారు.

తిరువతిలో మే 19 వతేదీన ప్రజలు వారికి స్వర్ణోత్సవాన్ని జరుపుతారు. మే 19 వ తేదీన ముఖ్యమంత్రికి 50 సంవత్సరాలు నిండుతాయి.

కాశ్మీర్ సమస్యపై కొత్త సూచనలు

ఆయూబ్‌తో అమెరికా, బ్రిటన్ రాయబారుల మంతనాలు

కరాచీ, మే 6:

పాకిస్తాన్‌లో బ్రిటిష్ అమెరికన్ రాయబారులు సర్ మారిస్ జేమ్స్, శ్రీ వాల్టర్ మెస్సాఫీ పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌తో కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి సంబంధించిన కొత్త సూచనలపై నిన్న చర్చించారు.

కాశ్మీర్ వివాదం విషయమై బ్రిటన్, అమెరికా తాజాక్రమపై న్యూఢిల్లీనుంచి అభిప్రాయాలు చేరవిమిదట రావల్పిండిలో పాక్ అధ్యక్షునితో సమావేశాన్ని మారిస్, మెస్సాఫీలు విరామం చేశారు.

కాశ్మీర్ విభజనకు పాశ్చాత్యుల యత్నాలు

వెనుకటిమాదిరివమ్ముచేయాలని జాతీయమహాసభ విజ్ఞప్తి

శ్రీనగర్, మే 4: పాశ్చాత్యులు సూచిస్తున్న పద్ధతిలో జమ్మూ కాశ్మీర్ పేర్పాటును గురించి మరొకసారి జరుగుతున్న కొత్త ఆలోచనలను చేశంలోని అన్ని వర్గాలవారు సమైక్యంగా ప్రతిఘటించాలని కాశ్మీర్ జాతీయ మహాసభ కార్యవర్గం నేడొక విజ్ఞప్తి చేసింది.

భారత్‌తో కాశ్మీర్ సహవాసం ఈ పరిస్థితిలోకి పునాదివంటిదనీ, దీనిని ఎలాంటి అధికారంగూడా మార్చలేనీ కార్యవర్గం తీర్మానం స్పష్టంచేసింది. మా ప్రతిపాదికి విధానాలను వదులుకొనేటట్టు మమ్మల్ని ప్రేరేపించేయత్నానికి ఇదివరలో తీసుకురాబడిన వ్యక్తిని భారత ప్రజ గుర్తిస్తూ మమ్మల్ని నిలబడి నమ్మచేసింది.

మాతృభూమిని విలీనపరిచి, దాని సార్వభౌమాధికారాన్ని ప్రాదేశిక సమగ్రతను ఛిన్నభిన్నం చేయటానికి సంకోచపరి జరుగుతున్న యత్నాలను, జాతియొక్క దృఢనిర్ణయం వెనుకకు మరలిపోయేయగందనే ఈ కార్యవర్గం వమ్ముతున్నది" అని ఈ తీర్మానం స్పష్టం చేసింది.

అమెరికాలో నీగ్రో స్థితి

(గత ఆదివారం తరువాయి)

శ్రీ లూయిస్ గలాంటియర్ [ఎఫ్. ఎన్. ఎస్.]

దక్షిణ అమెరికాలోని ఆయా జాతులవారి మధ్యవున్న సమస్యలన్నా—వివిధ జాతులు పరస్పరం కలిసి పోవటమే. దక్షిణ అమెరికా ప్రజల మనస్సుల్లో నీగ్రోల అభివృద్ధి కున్నది ద్వితీయ స్థానమే. విద్యాబోధన విషయంలో నీగ్రోలకు ప్రత్యేకంగా తెల్లవాళ్లతోపాటు సమానంగా విద్యా వసతులు కల్పించాలనే సిద్ధాంతాన్ని అమెరికా సుప్రీం కోర్టు చాలా ఏండ్ల క్రిందటే పునర్నిర్ణయించి వున్నది. మొత్తముమీద ఈ సిద్ధాంతము చాలావరకు శిరసావహించబడినది.

దక్షిణ అమెరికాలో నీగ్రో పిల్లలు తెల్లవాళ్ల పిల్లలకంటె ఎక్కువగా ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలకు పోజరవుతారు. ఈ పాఠశాలలకు, తెల్లవాళ్ల పిల్లల స్కూళ్లకంటే మంచి పరికరాలు సమకూర్చబడినవి. నీగ్రోల పిల్లల స్కూళ్లు అర్థాధరు నికంగాను ఉన్నవి.

వలసాధిప దేశాలైన బ్రిటిష్ రాజ్యాలలో, నీగ్రో ప్రముఖులను ఎలా ఉపయోగించుకోవాలన్నది తెలియకపోయినప్పటికి దక్షిణ అమెరికా కూడా 'నీగ్రో ప్రముఖుల' అస్థ అభిప్రాయాన్ని అంగీకరించింది. నీగ్రోలకు ప్రత్యేకంగా ఉన్నత విద్యా సంస్థలుండటానికి దక్షిణ అమెరికా ఎలాటి ఆక్షేపణ చెప్పలేదు. వాస్తవానికి అలాంటి విద్యా సంస్థల స్థాపనకు, వాటి నిర్వహణకు చాలావరకు దక్షిణ అమెరికనులు సహాయ పడ్డారు. తమ తమ దేశాల విశ్వ విద్యాలయాలలో చదువుకుంటున్న ఇటాలియనులు, ఫ్రెంచివాళ్లు, బ్రిటిషువాళ్లు, జర్మనులకంటే అమెరికాలో ఉన్న విద్యా సంస్థలలో చదువుకుంటున్న నీగ్రోల సంఖ్యే ఎక్కువ. అమెరికాలో నీగ్రోల జనాభా 2 కోట్లకంటే ఎక్కువ. ఉత్తర అమెరికాలోని ప్రసిద్ధ విశ్వ విద్యాలయాలలో, నీగ్రో విద్యార్థులలో ఎక్కువమంది చదువుకుంటున్నారు. ఆ విశ్వ విద్యాలయాలలో వర్ణ వివక్షణలేదు. కాని, దక్షిణ అమెరికాలో కొద్ది నీగ్రోల కాలేజీలలో తప్ప, తక్కిన అన్ని కాలేజీలలో ఉన్నత విద్యా బోధన అంత ప్రామాణికమైనదికాదు.

ప్రస్తుత సంఘర్షణంతా విద్యావిషయముపైనే. అది కూడా నీగ్రోలకు, తెల్లవాళ్లకు ప్రత్యేకంగా కాకుండా, అందరూ కలిసి, మెలసి చదువుకోవాలన్న దానిపైనే. ఈ జాతి వివక్షణ లేకుండా చేయటము వివిధ జాతుల మధ్య అంతర్వివాహాలను ప్రోత్సహించడమే సరి చాలామంది తెల్లవాళ్లు భావిస్తున్నారు. కాని, సంస్కారులైన, ఆలోచనాపరులైన కొద్ది మంది తెల్లవాళ్లు మాత్రము ఈ పూహకు లోబడకాలేదు. భయ పడటమూలేదు.

ఇక రాజకీయ సమానతా సమస్య. దక్షిణ అమెరికాలో మరీ దక్షిణాదిన చాలా నెపాలతో నీగ్రోలను వోటింగులో పాల్గొనకుండా చేస్తున్నారు. అప్పుడు వాళ్లను వోటు చేయడానికి అనుమతిస్తే, విద్యా సంస్థలలో జాతి వివక్షణా రహితమైన వ్యవస్థను శాసనము ద్వారా తమ నెత్తిపై రుద్ద గలుగుతారని, సిసిసిపి గవర్నర్ రాస్ బార్నెట్ వాదనను నమ్ము చేయగలగుతారని తెల్లవాళ్ల భయము. విద్యా బోధన విషయములో పూర్తిగా సమాన హక్కు నీగ్రోలకు వున్నదన్నది నిర్ణయించే హక్కు 50 ప్రత్యేక రాష్ట్రాలకు ఇవ్వబడినదేగాని, ఈ విషయము ఫెడరల్ ప్రభుత్వము నిర్ణయించవలసినదిగాదని రాస్ బార్నెట్స్ వాదన.

దక్షిణ అమెరికాలోకంటే ఉత్తర అమెరికాలో పరిస్థితి చాలా చిక్కైనది. అక్కడ నీగ్రో రాజకీయవేత్తలు తమ పెద్ద పెద్ద 'క్వార్టర్స్'లోని వోటర్లను అదుపులో ఉంచుకుంటారు. ప్రభుత్వం లాంటి ఉన్నత కార్యాలయాల్లోనేగాక, మున్సిపల్ కార్యాలయాల్లోను, న్యాయ స్థానాలలో న్యాయమూర్తులుగాను, బిషప్పులుగాను నీగ్రోలు ఉన్నారు. సంఘంలో ప్రముఖ వర్గాలన్నిటిలో నీగ్రోలున్నారు. ఫెడరల్, మున్సిపల్ ప్రభుత్వాలలో వేలాది నీగ్రోలు పని చేస్తున్నారు. అన్ని ట్రేడ్ యూనియన్‌లలో గాకపోయినప్పటికి, చాలా ట్రేడ్ యూనియన్‌లలో కుశలురైన నీగ్రో కార్మికులు చేర్చుకోబడినారు. నీగ్రో సంగీతజ్ఞులపై నీగ్రో క్రీడాకారులు, తమ ప్రజలపట్ల మంచి వైఖరిని కల్పించేందుకు చాలా కృషి చేశారు.

ఉత్తర అమెరికాలోని జనాభాలో మొత్తం మీద పెద్ద మనుష్యుల క్లబ్‌లలో నీగ్రోలకు సభ్యత్వముపై సరాసరిమైన ప్రతికూల అభిప్రాయము ఇంకా ఉన్నది. వృత్తికి సంబంధించిన సంఘాలలో ఈ ప్రతికూలత చాలా తక్కువ.

ఆ యా క్వార్టర్లలోని నివాస గృహాలు యజమానులలో కూడా, సాధారణంగా నీగ్రో వ్యతిరేక భావము లేకపోయినప్పటికి, వారిలో ఒక విధమైన దురభిప్రాయము బలంగా ఉన్నది. తమ ప్రక్కయింటిని ఒక నీగ్రో కొనుక్కుంటే వెంటనే తమ ఆస్తి విలువ పడిపోతుందని అభిప్రాయము తెల్లవాళ్లలో వుంది. ఇందుకు చెప్పబడే కారణమిది. ఒక చోట ఒక నీగ్రో నివాస మేర్పరచుకుంటే వెంటనే అక్కడికి ఇతర నీగ్రోలు కూడా వచ్చి నివాస మేర్పరచుకుంటారు. ఆనైనా ఆ వీధి, లేదా క్వారరు అంతా పూర్తిగా నీగ్రోల వీధిగాను, లేక నీగ్రోల క్వార్టరుగాను మారుతుంది. ఇది అవాంఛనీయము.

అయితే ఉత్తర అమెరికాలో ప్రతిచోట కాలేజీలలో చదువుకునే నీగ్రో విద్యార్థులు, తెల్లవాళ్లయిన విద్యార్థులు, మేధా సంపన్నమైన సహచరత్వము కోసమా అన్నట్లు ఒకచోట గుమికూడుతుంటారు. కలిసి, మెలసి తిరుగుతుంటారు. దక్షిణాదిన జాతి వివక్షణను అంతమొందించడంలో శ్వేత విద్యార్థులు చాలామంది నీగ్రో విద్యార్థులను బలపరుస్తున్నారు. వారి ధైర్యాన్ని మెచ్చుకుంటున్నారు. అయినా, ఉత్తరాదివున్న 'అసిసియేషన్'ల పద్ధతి భవిష్యత్తు పునాదికి చాలా మంచిదని నా కనిపిస్తుంది.

మరో విషయం మేమంటే అమెరికా నీధుల్లో నీగ్రో బాలికలు, తెల్లవాళ్ల తాలూకు బాలికలు—స్కూళ్లకు, ఆఫీసులకు, భోజనాలకు పోయేటప్పుడు ఏడెనిమిదిమంది చొప్పున కలిసి మెలిసి హుషారుగా మాట్లాడుకుంటూ పోవటము చూడవచ్చు. న్యూయార్కు పట్టణములో తెల్లవాళ్లు, నీగ్రోల బాలికలు కలిసి మెలిసి పోతుండటము చూడవచ్చు. అయితే ఇలా తిరగడము మగవాళ్లయిన కార్మికులలో చాలా తక్కువ. కార్యాలయాల్లోను, తదితర గుమాస్తా ఉద్యోగాల్లో పని చేసే నీగ్రోలలో ఆడవాళ్లకంటే మగవాళ్లు తక్కువేమో పని, లేదా అమెరికన్ స్త్రీలలో జాతి భావము తక్కువేమోనని నా అనుమానము.

చాలా ఏండ్లక్రితం అప్పటి "న్యూయార్కర్" మేగజైన్ ఎడిటర్ శ్రీ హరాల్డ్ రాస్ ఇంటిలో కూర్చొని ఉన్నారు. న్యూయార్క్ మేయర్‌ను ఎగతాళిచేస్తూ, పెక్సాన్ వాస్తవ్యురాలు అయిన ఒక స్త్రీ ఇలా అన్నది. "మేయరుగారు, హోటలోలో ఒక నీగ్రో స్త్రీతో కలిసి మీరు భోజనముచే యుటము ఎవరైనా చూడటము మీకు ఇష్టంగా ఉందా?' ఆయన సమాధానము, "మేడమ్ నేను రాజకీయవేత్తను, పికిరిందము గాకపోతే అలా ఎందుకు తినగూడదో నాకు అర్థమవడము లేదు." ఇలా వాద ప్రతివాదాలు జరిగాక, చివరకు పెక్సాన్ వాస్తవ్యురాలైన ఆ స్త్రీ ఇలా సవాల్ చేసింది. "మీ కూతురు ఒక నీగ్రోను వివాహమాడాలని ఇష్టపడుతున్నారా!' "మేయర్ అందుకు సమాధానమిస్తూ, ఇలాటి పట్టి ఎవ్వరికీ తట్టనిస్థితికి మన సంస్కృతి వచ్చే దిన మొస్తుందన్నారు.

లేఖలు

విజయవాడ పంచదార వాడకందార్లకు, కిరాణా వర్తకులకు విజ్ఞప్తి

ఆర్యా, విజయవాడ పట్టణములో వాడకం వాళ్లకు పంచదార సక్రమముగా సప్లయి కాగ అందులకు చిల్లర కిరాణ వర్తకులకు తగిన కోటాలు నిర్ణయించుటకు కలెక్టరుగారు అంగీకరించియున్నారు. అంతవరకు తాత్కాలికంగా పంచదార కొరతను తీర్చుటకు కె.సి.పి శెట్టి కంటరీగారు ప్రతిరోజూ 160 బస్తాలు రవిజచేయుటకు ఆ సరుకు తను డిపోద్వారా చిల్లర వర్తకులకు సప్లయిచేయుటకు అంగీకరించినారు. సదరు పంచదారకు పాలసేలు రేటు కిలోగ్రాము 1 కి రు 1-14 గాగా (అనగా బస్తా రు 114-00) చిల్లర అమ్మకపు రేటు కిలోగ్రాము 1 కి రు 1-16 గాను కలెక్టరుగారు నిర్ణయించియున్నారు.

ఆ

దేశంలో ఏర్పడ్డ చక్కెర ఇబ్బంది తాత్కాలికమే

కొత్తసరుకు విడుదలతో పరిస్థితి మెరుగుకావచ్చని ఉపమంత్రి థామస్ హామీ

న్యూఢిల్లీ, మే 5. చక్కెర కంట్రోలు ఉత్తర్వు జారీకారణంగా దేశంలోని వివిధ ప్రాంతాలకు ఏర్పడిన చక్కెర కొరత తాత్కాలికమేనని కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ నేడిక్కడ పత్రికా ప్రతినిధులకు వెల్లడించారు.

ఫ్యాక్టరీలనుండి విడుదల చేసిన కొత్త సరుకు వివిధ ప్రాంతాలకు చేరుకోవటం, చక్కెర వంపిణీలో ఎక్కువ తడువును ఉంచటంతో పరిస్థితి మరుగు కాగలదని వారు తెల్పారు.

థామస్ విడిచటకివచ్చారు. వారు కేరళ రాష్ట్రంలో బాదురోజులు వర్ణిస్తారు.

ప్రభుత్వం క్రిందటనెల చక్కెర కంట్రోలు ఉత్తర్వును జారీ చేసినప్పుడు ఒక ఖరీదు లక్ష టన్నులకు పైగా చక్కెర ఉన్నదని వారు ప్రభుత్వం నిర్ణయించిన కంట్రోలు ధరకన్నా ఎక్కువ ధరకు ఈ సరుకును కొన్నారు. బహుశా ఆ చక్కెరంతా వారు దాచి పెట్టి వుంటారని థామస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా సబ్సిడీ క్రింద వర్తకులపై కలిగిన నష్టాలు తీసుకోవాలని వారు కోరారు. కంట్రోలు ధరకు చక్కెర సమృద్ధిగా సరఫరా అయ్యేట్టు రాష్ట్ర స్థాయిలో చర్యలను తీసుకోవుంటే పరిస్థితి ఇంత చక్కగా వుండేదని వారన్నారు.

కంట్రోల్ ఉత్తర్వును వారు సమర్థించారు.

కేరళకు నెలకు 6000 టన్నుల చక్కెర కేటాయింపబడిందని ఆ రాష్ట్ర అవసరాలకు సరిపోతుందని తాను నమ్మానని శ్రీ థామస్ తెల్పారు.

కొత్తకోటలో అగ్నిప్రమాదం

ఇద్దరి మరణం: 1400 ఇళ్లు దగ్ధం

హైదరాబాద్, మే 4: విశాఖపట్నంజిల్లా కొత్తకోట గ్రామంలో గత గురువారం సంభవించిన అగ్ని ప్రమాదంలో ఇద్దరు కాలి చనిపోయినట్లు 1400 ఇళ్లు బూడిద అయినట్లు నేడు ఇక్కడికి చేరిన సమాచారం ద్వారా తెలిసింది. ప్రమాదకారణము గూర్చి దర్యాప్తు జరుగుతోంది.

చెరోపాలెం అడరోడ్డుకు ప్రారంభోత్సవం

నెల్లూరు, మే 5. 50 శాతం అర్థిక మేరకు గ్రామస్థుల శ్రమదానంతో చేయబడిన చెరోపాలెం అడ్డరోడ్డుకు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వి. గోపాల్ గత బుధవారం ప్రారంభోత్సవం చేశారు.

ఈ రెండు వైపుల రోడ్డు వెడుపటకు 30 వేల అర్థిక తోడ్పడుతుందని అంచనా వేయబడినది. దీనికి 15 వేల మేరకు చెరోపాలెం గ్రామస్థులు శ్రమదానం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఎంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ కె. నివాసులు రెడ్డి మాట్లాడుతూ, తమ ఎన్నికలో అడ్డరోడ్డు వేయవలసిన గ్రామాల ఆమోదం అనే వుద్యమాన్ని వాటికి కూడా రోడ్డు వేసేందుకు తరలించే ప్రారంభించబడుతుందని వారు తెలియజేశారు. శ్రీయుతులు డి. తిమ్మనపాలెడ్డి, ఎం. రామిరెడ్డి, కె. సుబ్బరెడ్డి, కలెక్టరు శ్రీ రాజగోపాల్ గారు ఉపన్యసించారు. ఈ సందర్భంగా ప్రజా సంబంధాల శాఖవారు బుర్రకథ చెప్పించారు.

(స్వ. వి.)

"పన్నుల చెల్లింపుకు వెనుకాడరాదు"

ముఖ్యమంత్రి అభ్యర్థన:

రాజమండ్రి, మే 5. పంచాయతీ జీవిత పథకాలలో తేలవలసిన పన్నులు చెల్లించిన పాటన సమితుల జిల్లా సమితుల అధ్యక్షులు సూచించాలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఇక్కడ జరిగిన సభలో వాగ్దానం అన్నారు.

రూరల్ స్కూల్ పంచాయతీరాజ్ ఏర్పరిచేందుకు జరుగుతున్నదని ఇటీవలే ప్రణాళికలశాఖ కార్యదర్శి శ్రీ సుబ్రహ్మణ్యానికి పంపినట్లున్నారు.

ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఇవి ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించినందుకు ప్రజలను ముఖ్యమంత్రి అభినందించారు. దేశాభివృద్ధికై విధించే ఏ పన్నైనా నా వంతుగా చెల్లించేందుకు ప్రజలు తటపటాయిస్తే దేశాభివృద్ధి కుంటుపడుతుందని, అంతేగాకుండా అది దేశభద్రతకు చాలా హానికరమని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

అధికారుల సహకారం శ్రీ తోట మస్తాన్ (ఎం.ఎల్.సి) ఇతర వక్తలు ఎన్నికైన 5 నెలల బహుమానాలు పంచారు. రాజమండ్రి పంచాయతీ తీర్మానం అభినందించారు.

"పప. చ కార్మికుల మహాసభకు భారత ప్రతినిధివర్గం

కలకత్తా మే 5: జెనీవాలో జూన్ 6 నుండి 27 వ తేదీవరకు జరిగే అంతర్జాతీయ కార్మిక సంస్థ సభకు వెళ్లే భారత ప్రతినిధివర్గానికి ఎరిసి కార్మికశాఖ మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తన నాయకత్వం వహిస్తారని ప్రకటించారు.

ఈ సంవత్సరం కార్మిక శాఖ మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇక్కడ జరిగిన సభలో మాట్లాడుతూ అన్నారు.

కేంద్ర కార్మికశాఖ మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇక్కడ జరిగిన సభలో మాట్లాడుతూ అన్నారు.

సహకార్మికులకు వేతనాల పెంపు

న్యూఢిల్లీ, మే 5. సహకార్మికులకు వేతనాలు పెంచుటకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయమై ఇటీవల జరిగిన సమావేశంలో కార్మికులు, యాజమాన్యం మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం కార్మికులకు 15 శాతం వేతనాలు పెంచుతారు. ఇందువల్ల 1500 మంది కార్మికులు లాభపడతారు. ఈ ఒప్పందం ప్రకారం కార్మికులకు 15 శాతం వేతనాలు పెంచుతారు. ఇందువల్ల 1500 మంది కార్మికులు లాభపడతారు. ఈ ఒప్పందం ప్రకారం కార్మికులకు 15 శాతం వేతనాలు పెంచుతారు. ఇందువల్ల 1500 మంది కార్మికులు లాభపడతారు.

విచారణ కమిషన్‌పై న్యాయవాదుల నివేదిక

బయటపడిన పత్రాల పరిశీలనకు ప్రభుత్వం ఆమోదం

న్యూఢిల్లీ, మే 4: ప్రారంభములో కొంత వ్యతిరేకత గాలున్నా, ప్రభుత్వము నేడు విచారణ కమిషన్ సిఫార్సులపై న్యాయశాస్త్రవేత్తల సలహాసంఘానికి మొదటి అధ్యాయం పోరుతో పార్లమెంటులోని ప్రతిపక్ష సభ్యులకు అందజేయబడిన కొన్ని పత్రాలను పరిశీలించాలని అంగీకరించింది.

ప్రజాభిప్రాయాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ భాగమును పార్లమెంటుకు సమర్పించక ముందు ఇంకొకసారి ప్రభుత్వము నిలిపివేసింది.

ఈ పత్రము కాపీలు తమకు పోస్టులో అందలేదని, అవి యుద్ధాన్ని ప్రకటించిన తరువాత ప్రభుత్వము తేల్చి చెప్పాలని ఈ సభలో కొన్ని సభ్యులు నిలదీసారు. కొంతమంది కాంగ్రెసు సభ్యులు కూడా ఇందులో చేరారు.

మొట్టమొదట శ్రీ భూపేష్‌గుప్తా రాజ్యసభలో ఈ విషయాన్ని ప్రస్తావించారు. కొంత అర్థరాత్రి సభలో జరిగిన తరువాత అధ్యక్షుని సూచనపై ఈ పత్రము పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికి పంపబడింది. లోక్‌సభలో ఈ సమస్యపై ఒక రోజంతా వాదం జరిగింది.

హోంమంత్రి శ్రీ ఆర్. యం. హజార్‌నవీస్ సాంకేతిక కారణాలపై ఈ విషయ పరిశీలనకు అక్షేపణ తెలిపారు. నివేదికలోని మొదటి అధ్యాయం రహస్య నివేదిక అని పేర్కొన్నారు. సభ్యులు నెట్టు, సదలనందునను, సభాపతి సూచనపై ఈ పత్రము దొంగచాటుగా బయటపడిందేమో పరిశీలించడానికి అంగీకరించారు. విచారణ అనంతరమే ఈ పత్రములోని అంశాలను ధృవపరచుటకు ప్రభుత్వానికి ఎంత వరకు సాధ్యమో చెప్పజాలవన్నారు.

పశ్చిమగోదావరిలో స్పోటకం వ్యాధి

30 మంది పిల్లలు మృతి

పూర్ణాపురం, మే 5: పట్టణంలో స్పోటకం వ్యాధి ఉధృతంగా వుంది ఇప్పటికి సుమారు 30 మంది పిల్లలవరకు చనిపోయి వుంటారని స్థానికి పెద్దలు తెలిపారు వ్యాధి నివారణ కృషికి గాను అదనపు సిబ్బందిని పంపవలసిందిగా జిల్లా పంచాయతీ వారు పై అధికారులకు వ్రాశారని తెలిసింది. (స్వ. వి.)

నూటికి నూరుపాళ్లు పన్నుల వసూలు

బాపట్ల, మే 5: బాపట్ల పంచాయతీపరిధిలో వెందిన చీరాలపాలెం, వెదుళ్ళపల్లి, జమ్ములపాలెం, జిల్లెళ్ళమూడి, గోపాలపురం, పూండి, ఈతేరు, గుడిపూడి, గాజులపాలెం, తూర్పు పాలెం, చిలుమాయపాలెం, బుద్ధాం, భక్తిపాలెం, కోడూరు, ఇ. ఎస్ పాలెం, మంతెన వారిపాలెం గ్రామపంచాయతీలు 1962-63 సంవత్సరపు పన్నులు [illegible]

"ఋషితుల్యులు శ్రీ విశ్వనాథ"

విజయవాడ సన్మాన సభలో కవిసామ్రాట్టుకు ప్రముఖుల జోహార్లు

(ఆంధ్రపత్రిక విలేకరి)

విజయవాడ, మే 5. నేటి దేశకాల పరిస్థితులలో శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు రచించిన కొన్ని గ్రంథాలయన సంస్కృతంలోనికి అనువదించవలసి వున్నదని గత గురువారం ఇక్కడ రామకృష్ణ గ్రంథాలయంలో జరిగిన సభలో ఆంధ్రోపన్యాసకులు జనమంచి వేంకట రామశాస్త్రి అన్నారు.

కేంద్ర సాహిత్య అకాడమీ ప్రచురించిన "విశ్వనాథ మధ్యాకర్షణలు" అనే పుస్తకం విడుదల సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు పాటబండి అధ్యక్షత వహించారు. గ్రంథాలయ కార్యదర్శి శ్రీ గూడూరి సుబ్బారావు సన్మాన పత్రం చదివి, శ్రీ విశ్వనాథకు తన వస్త్రాలతో సత్కరించారు. మల్లెల శ్రీరామమూర్తి, ఇంకా పలువురు బహుగా కలిసారు.

లలితాలయ కళాశాల ఆంధ్రశాఖ ప్రధాన కార్యదర్శి కె. విశ్వనాథరావు మాట్లాడుతూ సన్మానం, తిక్కన, పెద్దనాదుల అంతటి ఆర్షత్వం గా నే దిలే ఎలాగుటుందో విశ్వనాథ నాకు అలా అనిపిస్తారు. సవ్యసాహిత్యంలో నిండిన [illegible] చేసారు. చేసిన సదా బంగారం చేసిన మనడయను. ఆయన పదాలు వ్రాయరు; చెప్పేతారు. నవలలను "దర్శకత్వం" చేస్తారు. ఒకనవలలో 'కియోదగల'ను దర్శకత్వం చేశారు. నవలల ఔచిత్యం, రామాయణ కీర్తనలు 15 రోజులలో 1500 పద్యాలు పూర్తి చేయగలనని చెప్పినదట్టి ఆయన. వారిని ఋషిరాజనుకుంటాను భావించాను. వారి వ్యక్తిత్వాలు సామాన్యులకు అర్థం కావు. వారి కవితలు అర్థం కావు. ఆయన కవితలు ఎవరూ చదివి తీరి చదివేదు. రాయడానికి కోసంవున్నట్టు పైకి కనిపించినా లోపల మనకు ఆసరా పేను ఉంది. విశ్వనాథ ఋషితుల్యుడు" అన్నారు.

శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి మాట్లాడుతూ, విశ్వనాథను ముక్తకంఠంగా అభినందించారు.

"ఆంధ్ర శాస్త్రి, ఆంధ్ర దళితవిషయంలో జాతీయతను విశ్వనాథ పక్షన నిలిచారు. ఈ మధ్య నే లోపాలు తెలిసినట్లు వ్రాయడానికి కాదనీ, తాను వాసిగాదే ఇచ్చితంగా తమకు తెలిసినట్లు విశ్వనాథ వారే అన్నారు. నన్నయ దులకు తీసిన పోకడలతో ఏదక్రవితా నిల్చ ప్రజలలోనే నవనవలు నిలిచి వారియూ." అన్నారు.

శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య ఇలా అన్నారు. "ఒక్కొక్క కవిని ఒక్కొక్కవిధంగా గమనించాలి. తిరుపతి వేంకటకవులు కవితా ఉద్యమాన్ని సృష్టించారు. వారి అవిర్భావం పాలిన కవితాయుగానికి పాతధ్యాయం; నవీన కవితా నాందీవాక్యం. విశ్వనాథగొప్పదనం ఎందులో పద్య కావ్యాలు, నాటకాలు, నాటికలు నవలలు మన గురువని ఇవి వ్రాసినవారు 'సజీవాత్మ భవిష్యత్.'"

విశ్వనాథవల్ల విజయవాడకు సాహిత్యరంగంలో విశిష్టస్థాన ఏర్పడిందని శ్రీ పంచంటి సూర్యనారాయణ మూర్తి అన్నారు.

అధునాతన సంప్రదాయంతో పనాతన సంప్రదాయాన్ని మేళవించిన వ్యక్తి అని శ్రీ అలపూరు రాజగోపాలరావు అన్నారు.

జాతి, సాహిత్యం ఉన్నంతకాలం విశ్వనాథను స్మరించుకుంటాం. ఈ మహాకవిని మన పుణ్యక్షేత్రం గౌరవించకపోయిన, దౌర్భాగ్యం." అని శ్రీ బందా కనకలింగేశ్వరరావు పేర్కొన్నారు.

శ్రీ జమ్మలమడక మాట్లాడుతూ ఇలా అన్నారు: "విశ్వనాథ గ్రంథాలను సంస్కృతంలోనికి కొన్నిటినయినా తీసుకువస్తే స్వతంత్ర భారతదేశానికి విశిష్ట తత్వదర్శనం కల్పవృక్షం రామబ్రహ్మ గారిచే గ్రంథం పాత్రుల్లో రామాయణం పరమార్థం కాగా కల్పవృక్షం కాంతాసమ్మితం అవుతుంది. 'విశ్వనాథ గ్రంథాలకాలు' గ్రంథం రచించాలని వుంది. రామాయణానికి ఎందరివారో వ్యాఖ్యానం చేశారు విశ్వనాథ అద్వైతబద్ధం. పరంగా కల్పవృక్షం వ్రాశారు కాబట్టి నేనే దానిలో కవి ప్రతిభ స్పష్టం అవుతుంది. విశ్వనాథలో ఆ ప్రజ్ఞ బాగావుంది. కల్పవృక్షం పూజనీయం.

ఈయనని పాశ్చాత్య గ్రంథాలు కావాలి. విశ్వనాథ కవితా సన్మానమే కావాలికాని ఆయనకు సన్మానం అక్కరలేదు."

ఆలిండియా రేడియో సేషన్ డైరెక్టరు శ్రీ బి. కె. సేనర్సింహ, శ్రీ అయ్యంగారి వెంకటరమణయ్య కూడా మాట్లాడారు.

విశ్వనాథ కృతులన్నీ తెలుపుతూ రామాయణంలో సీతాదేవియే ప్రధానపాత్ర అని పేర్కొన్నారు.

శ్రీకాకుళం జిల్లాలో జలప్రళయంగా శిస్తు వసూళ్లు

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం కార్యదర్శి ప్రకటన

హైదరాబాద్, మే 5. శ్రీకాకుళం జిల్లా గనిపాలు అధికారుల బలవంతము ఎక్కువగా వున్నట్లు పేర్కొంటూ, పలువురు రైతులు వారి వారి పన్నులు చెల్లించేటట్లు తమ కార్యాలయానికి ఫిర్యాదులు అందుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

"ముఖ్యంగా శ్రీకాకుళము జిల్లా నందు అందుతున్న నివేదికలు ఎక్కువగాను బాధాకరముగాను వుంటున్నాయి. దాదాపు అన్ని తాలూకాలందు పన్నులు జప్తు గుతున్నట్లు నివేదికలు అందుతున్నాయి.

ఈ పరిస్థితి ఇటీవల కాలంలో వరి తింగము పంటకు కష్టనష్టములు దుర్భరమైనట్లున్నాయి. పెద్ద పొడవు, దిగుబడి తగ్గడమో జరిగింది. మరోవైపు ధరలు పడిపోయాయి. ఇట్టి పరిస్థితి కన్నా ముగావుంది. తీరికితోడు రైతులు అదనపు శిస్తు చెల్లించుటకు బాధపడుట సహజమే అనేకచోట్ల వ్యవసాయభూమి లభరిలుతగ్గాయి.

ఈ కారణాలవలన గుంటూరు, శ్రీకాకుళము జిల్లా పరిషత్‌లు అదనపు శిస్తు వసూలును రద్దు చేయవలసిందిగా ప్రభుత్వానికి వ్రాయాలని తీర్మానించాయి. ప్రభుత్వం దీనిని పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవలసి యున్నది. కోరుచున్నాయి.

గనిపాలు అధికారుల పీడనము, అసమంజస చర్యలను నిరసిస్తూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము" అని శ్రీ కృష్ణారావు ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడు వసూలును ఈ సంవత్సరానికి వాయిదా వేయించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు.

బంగారి జమీన్‌దారు హైస్కూల్ 65 వ వార్షికోత్సవము

చిత్తూరు, మే 5: స్థానిక బంగారి జమీన్‌దారు హైస్కూల్ 65 వ వార్షికోత్సవము ఏప్రిల్ 30 వ తేదీన శ్రీ ఇ. నారాయణరావు (డి. ఎస్. ఎం.) అధ్యక్షతన జరిగినది.

దీని పాంతానంతరం ప్రధానోపాధ్యాయుడు కె. నారాయణయ్య సంగతంచెప్పి వార్షిక నివేదిక చదివినారు. దాక్టర్ జి. రాజాంబాళ్ గారు విద్యార్థి, విద్యార్థినులకు బహుమతులు బహుమతులు కలిగించారు.

"ఋషితుల్యులు శ్రీ విశ్వనాథ"

విజయవాడ సన్మాన సభలో కవిసామ్రాట్టుకు ప్రముఖుల జోహార్లు

(ఆంధ్రపత్రిక విలేకరి)

విజయవాడ, మే 5. నేటి దేశకాల పరిస్థితులలో శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు రచించిన కొన్ని గ్రంథాలయన సంస్కృతంలోనికి అనువదించవలసి వున్నదని గత గురువారం ఇక్కడ రామకృష్ణ గ్రంథాలయంలో జరిగిన సభలో ఆంధ్రోపన్యాసకులు జనమంచి వేంకట రామశాస్త్రి అన్నారు.

కేంద్ర సాహిత్య అకాడమీ ప్రచురించిన "విశ్వనాథ మధ్యాకర్షణలు" అనే పుస్తకం విడుదల సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు పాటబండి అధ్యక్షత వహించారు. గ్రంథాలయ కార్యదర్శి శ్రీ గూడూరి సుబ్బారావు సన్మాన పత్రం చదివి, శ్రీ విశ్వనాథకు తన వస్త్రాలతో సత్కరించారు. మల్లెల శ్రీరామమూర్తి, ఇంకా పలువురు బహుగా కలిసారు.

లలితాలయ కళాశాల ఆంధ్రశాఖ ప్రధాన కార్యదర్శి కె. విశ్వనాథరావు మాట్లాడుతూ సన్మానం, తిక్కన, పెద్దనాదుల అంతటి ఆర్షత్వం గా నే దిలే ఎలాగుటుందో విశ్వనాథ నాకు అలా అనిపిస్తారు. సవ్యసాహిత్యంలో నిండిన [illegible] చేసారు. చేసిన సదా బంగారం చేసిన మనడయను. ఆయన పదాలు వ్రాయరు; చెప్పేతారు. నవలలను "దర్శకత్వం" చేస్తారు. ఒకనవలలో 'కియోదగల'ను దర్శకత్వం చేశారు. నవలల ఔచిత్యం, రామాయణ కీర్తనలు 15 రోజులలో 1500 పద్యాలు పూర్తి చేయగలనని చెప్పినదట్టి ఆయన. వారిని ఋషిరాజనుకుంటాను భావించాను. వారి వ్యక్తిత్వాలు సామాన్యులకు అర్థం కావు. వారి కవితలు అర్థం కావు. ఆయన కవితలు ఎవరూ చదివి తీరి చదివేదు. రాయడానికి కోసంవున్నట్టు పైకి కనిపించినా లోపల మనకు ఆసరా పేను ఉంది. విశ్వనాథ ఋషితుల్యుడు" అన్నారు.

శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి మాట్లాడుతూ, విశ్వనాథను ముక్తకంఠంగా అభినందించారు.

"ఆంధ్ర శాస్త్రి, ఆంధ్ర దళితవిషయంలో జాతీయతను విశ్వనాథ పక్షన నిలిచారు. ఈ మధ్య నే లోపాలు తెలిసినట్లు వ్రాయడానికి కాదనీ, తాను వాసిగాదే ఇచ్చితంగా తమకు తెలిసినట్లు విశ్వనాథ వారే అన్నారు. నన్నయ దులకు తీసిన పోకడలతో ఏదక్రవితా నిల్చ ప్రజలలోనే నవనవలు నిలిచి వారియూ." అన్నారు.

శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య ఇలా అన్నారు. "ఒక్కొక్క కవిని ఒక్కొక్కవిధంగా గమనించాలి. తిరుపతి వేంకటకవులు కవితా ఉద్యమాన్ని సృష్టించారు. వారి అవిర్భావం పాలిన కవితాయుగానికి పాతధ్యాయం; నవీన కవితా నాందీవాక్యం. విశ్వనాథగొప్పదనం ఎందులో పద్య కావ్యాలు, నాటకాలు, నాటికలు నవలలు మన గురువని ఇవి వ్రాసినవారు 'సజీవాత్మ భవిష్యత్.'"

విశ్వనాథవల్ల విజయవాడకు సాహిత్యరంగంలో విశిష్టస్థాన ఏర్పడిందని శ్రీ పంచంటి సూర్యనారాయణ మూర్తి అన్నారు.

అధునాతన సంప్రదాయంతో పనాతన సంప్రదాయాన్ని మేళవించిన వ్యక్తి అని శ్రీ అలపూరు రాజగోపాలరావు అన్నారు.

జాతి, సాహిత్యం ఉన్నంతకాలం విశ్వనాథను స్మరించుకుంటాం. ఈ మహాకవిని మన పుణ్యక్షేత్రం గౌరవించకపోయిన, దౌర్భాగ్యం." అని శ్రీ బందా కనకలింగేశ్వరరావు పేర్కొన్నారు.

శ్రీ జమ్మలమడక మాట్లాడుతూ ఇలా అన్నారు: "విశ్వనాథ గ్రంథాలను సంస్కృతంలోనికి కొన్నిటినయినా తీసుకువస్తే స్వతంత్ర భారతదేశానికి విశిష్ట తత్వదర్శనం కల్పవృక్షం రామబ్రహ్మ గారిచే గ్రంథం పాత్రుల్లో రామాయణం పరమార్థం కాగా కల్పవృక్షం కాంతాసమ్మితం అవుతుంది. 'విశ్వనాథ గ్రంథాలకాలు' గ్రంథం రచించాలని వుంది. రామాయణానికి ఎందరివారో వ్యాఖ్యానం చేశారు విశ్వనాథ అద్వైతబద్ధం. పరంగా కల్పవృక్షం వ్రాశారు కాబట్టి నేనే దానిలో కవి ప్రతిభ స్పష్టం అవుతుంది. విశ్వనాథలో ఆ ప్రజ్ఞ బాగావుంది. కల్పవృక్షం పూజనీయం.

ఈయనని పాశ్చాత్య గ్రంథాలు కావాలి. విశ్వనాథ కవితా సన్మానమే కావాలికాని ఆయనకు సన్మానం అక్కరలేదు."

ఆలిండియా రేడియో సేషన్ డైరెక్టరు శ్రీ బి. కె. సేనర్సింహ, శ్రీ అయ్యంగారి వెంకటరమణయ్య కూడా మాట్లాడారు.

విశ్వనాథ కృతులన్నీ తెలుపుతూ రామాయణంలో సీతాదేవియే ప్రధానపాత్ర అని పేర్కొన్నారు.

కాంగ్రెసు అధ్యక్షునికి సన్మాన సన్నాహాలు

ఆహ్వాన సంఘంచే ఉపసంఘాల ఏర్పాటు

హైదరాబాద్, మే 4: కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య మే 10 న ఇక్కడికి రానున్న సందర్భంలో వారికి ఘనసన్మానము చేయుటకుగాను ఆహ్వానసంఘం వివిధ కార్యనిర్వహణకు ఈ క్రింది ఉపసంఘాలను ఏర్పాటుచేశారు.

బ్రిసిటీ సంఘం: శ్రీయుతులు కాలం లక్ష్మీనారాయణ, ఎల్. ఆర్. నాయుడు, కేశవ ప్రసాద్, రహమత్ ఆలీ, కె. వి. సుందరినాథ్.

ఆర్థిక సంఘం: శ్రీయుతులు కల్వకుంట్ల సూర్యనారాయణరావు, కొండా లక్ష్మణ్ బాపూజీ, గణేష్‌సింగ్, డి. పి. ఇటాలియా, గోకుల్‌చంద్, కె. బ్రహ్మయ్య, శ్రీమతి రాజమణిదేవి.

రవాణా సంఘం: శ్రీయుతులు ఖుర్షిద్ హుసేన్, రామలింగం, వెంకటస్వామి, ఇంద్రపాల్ సింగ్. యం. వై. ఖాన్;

అలంకరణ సంఘం: శ్రీయుతులు కేశవ పర్వత్‌మిశ్రా యల్. ఆర్. నాయుడు, విఠల్ రావు, అంజయ్య, రోషన్ ఆలీఖాన్, రెబ్బా అంజయ్య;

రేగింపు సంఘం: శ్రీయుతులు జి. వెంకటస్వామి, అర్జునకుమార్, జె. హెచ్. కృష్ణమూర్తి, యం. బలరాం, రాంమూర్తి నాయుడు, డాక్టర్ ఏ గోల్కర్;

ప్రజాసంబంధాల సంఘం: శ్రీయుతులు టి. అంజయ్య, యం. ఆర్. శ్యామారావు, ఎ. రాజపాల్, మారుతీరావు.

రాజధాని వార్తలు

డా॥ కొలచిన సీతారామయ్య

'ఆంధ్రపత్రిక' కార్యాలయం సందర్శనం

హైదరాబాద్, మే 4 ప్రఖ్యాత భారతీయ శాస్త్రజ్ఞుడు డాక్టరు కొలచిన సీతారామయ్య ఇవాళ హైదరాబాద్‌లోని ఆంధ్రపత్రిక కార్యాలయాన్ని సందర్శించారు. వారు వచ్చినప్పుడు 45 సంవత్సరాల క్రితము తాము మద్రాస్‌లో వున్నప్పుడు ఆంధ్రపత్రిక వ్యవస్థాపకులు శ్రీ కాశీనాథుని దర్శనము చేసుకున్నామని వారి గొప్పతనాన్ని ఎరుగుదుమని అన్నారు.

డాక్టరు సీతారామయ్య ఇవాళ పత్రికా రచయితల సంఘం కార్యాలయములో పత్రికావారితో ఇష్టాగోష్ఠి జరిపి తమ చిన్ననాటి అనుభవాలు రష్యాలోను, ప్రపంచములోను తమ అనుభవాలు చెప్పారు,

నిన్న మొన్న నిజాంసాగర్‌లో పోచారం ప్రశాంతి స్థావరాలను చూచి వాటి సౌందర్యానికి ముగ్ధులయ్యామన్నారు. 45 ఏండ్ల క్రితము తాము శాస్త్రవిద్యార్థిగా స్పుటికపు రాళ్లు తెచ్చిన నందికొండ నేడు గొప్ప ప్రాజక్టు అయినందుకు సంతోషాన్ని వెలిబుచ్చి శ్రీశైలం, తిరుపతి, నాగార్జునసాగర్ గూడా చూసామన్నారు.

డాక్టరు సీతారామయ్య రెండురోజులక్రితము ఉస్మానియా విశ్వకళాపరిషత్‌ను చూసి అక్కడి శాస్త్రజ్ఞులతో పరిచయం చేసుకొన్నారు.

ఏనాటికైనా హిందీయే సామాన్యభాష

శాస్త్రజ్ఞుడు డా॥ సీతారామయ్య అభిప్రాయం

హైదరాబాద్, మే 5: రష్యాలో స్థిరపడిన ఆంధ్ర శాస్త్రజ్ఞుడు డాక్టరు కె. సీతారామయ్య నిన్న సాయంత్రము స్పుటికపు హిందీ భారతదేశములో సామాన్య భాషగా తప్పదని ప్రధానమంత్రి నెహ్రూ వెలువరిచిన అభిప్రాయంతో తాము ఏకీభవిస్తున్నామన్నారు.

రష్యాలో అనుభవాన్నబట్టి సమిష్టి భాష అభివృద్ధివలన ప్రాంతీయ భాషల అభివృద్ధి, ప్రాంతీయ సంస్కృతి దెబ్బతినలేదని శ్రీ సీతారామయ్య చెప్పారు.

రష్యన్ సమిష్టి భాషతో యిప్పటికీ రష్యాలో అనేక రష్టాలలో విశ్వవిద్యాలయం దశలో కూడా బోధన ఆయా రాష్ట్రాల భాషల్లో జరుగుతున్నట్లు పత్రికా రచయితల కార్యాలయంలో మాట్లాడుతూ డాక్టరు సీతారామయ్య అన్నారు.

వుత్తర ఒకటిగా వున్నంత వరకు అన్ని భాషలకు ఒకే సాంకేతిక పదజాలమును వినియోగించుటలోనికి లేమి వుండనవసరము లేదని, అంత్యాలను ఆయా భాషల అవసరాలకు అనుగుణముగా మల్చుకోవచ్చని ఆయన చెప్పారు. ఉదాహరణకు 'ఆక్సిజన్' అనే మాటకు లాటిన్‌లో వుత్పత్తి ఒకటే అని అన్నారు.

డాక్టరు సీతారామయ్య రెండురోజులక్రితము ఉస్మానియా విశ్వకళాపరిషత్‌ను చూసి అక్కడి శాస్త్రజ్ఞులతో పరిచయం చేసుకొన్నారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్ల సర్టిఫికెట్ పార్టు I సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు

హైదరాబాదు, మే 5: ఉస్మానియా వైద్యకళాశాలలోను విశాఖపట్నం, గుంటూరు వైద్యకళాశాలలోను 1963 ఏప్రిల్‌లో జరిగిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ సర్టిఫికెట్ పార్టు I సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలు.

పూర్తిగా పరీక్ష పాసయిన వారి నంబరు:- 5 10 17 27 31 32 40 48 61 66 68 టు 74 81 92 100 టు 104 107 108.

ఎలిమెంటరీ, అప్లయిడ్ ఫిజియాలజీ:- 1 3 4 8 9 15 19 23 33 టు 35 42 44 53 54 60 62 63 67 75 78 టు 80 82 టు 84 86 87 89 టు 91 93 టు 99 105 106 109 టు 111.

ఎలిమెంటరీ బాక్టీరియాలజీ, పాథాలజీ:- 11 టు 14 16 28 36 38 52 56 57 64 65 76 85 88.

వివాహ మహోత్సవం

మద్రాస్, మే 5. అన్నపూర్ణా సిక్కిర్ నిర్మాత శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు కుమారుడు చి॥ సీతారామస్వామి యం. బి. బి. ఎస్. కు, తూర్పు గోదావరిజిల్లా మిర్తిపాడు గ్రామస్థులు శ్రీ మద్ది పోట సుబ్బారావుగారి జ్యేష్ఠ కుమార్తె చి॥ లి॥ విజయం దత్తో మిర్తిపాడులో వధువు గృహమందు ఈనెల 4 వ తేదీరాత్రి వైభవముగా వివాహము జరిగింది. బంధు, మిత్రులు అనేకమంది ముహూర్తమునకు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

ఉక్కు పరిశ్రమలో కొన్ని శాఖల్లో కంట్రోళ్లు రద్దు

ప్రభుత్వ పరిశీలన: త్వరలోనే నిర్ణయం: సుబ్రహ్మణ్యం వెల్లడి

న్యూఢిల్లీ, మే 5:

ఉక్కు పరిశ్రమలో ఏ యే శాఖల్లో కంట్రోలును తొలగించవచ్చునో ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అతిత్వరలో నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నామని నేడిక్కడ ఉక్కు, భారీ పరిశ్రమలమంత్రి, శ్రీ సి. సుబ్రహ్మణ్యం వెల్లడిచేశారు.

ఉక్కు రద్దును తిరిగి రేకులుగా తీసే మిల్లుల సంఘం వార్షిక సర్వసభ్య సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ వారు తిరిగి ఉక్కు రేకులుగా తయారుచేసే ఉక్కు విషయంలో కంట్రోలును తొలగించటానికి ప్రభుత్వం యిటీవల తీసుకున్న నిర్ణయం చిట్ట చివరకు పరిశ్రమకు ప్రయోజనకారిగా వుండగలదని తెల్పారు. అలా కాకపోతే తన నిర్ణయాన్ని మార్చుకోవటానికి ప్రభుత్వానికి పరువు ప్రతిష్ఠలేం అడ్డు రావని వారు హామీనిచ్చారు.

ఈ మిల్లులో ఆధునిక యంత్రాలను ఏర్పాటుచేయాలని మంత్రి కోరారు. మిల్లుల యాజమాన్యంలోని కార్మికులను ప్రభుత్వం తొల

రాష్ట్రవార్తలు

త్యాగరాజ, నారాయణదాస, బాపూజీ సమితి 12 వ వార్షిక సభలు

రాజమండ్రి, మే 5: రాజమండ్రిలోని సుప్రసిద్ధ సంగీత కళా సంఘం శ్రీ త్యాగరాజ నారాయణదాస - బాపూజీ సమితివారి 12 వ వార్షిక సభలు, సంగీత సభలు ఇన్నీసుపేటలోని త్యాగరాజ వీధిలో ఏప్రిల్ 26 తేదీనుండి 30 వ తేదీ వరకు శ్రోతలపేరుగా అకర్షణీయంగా జరుపబడినవి.

తొలిరోజు స్వామి నిర్వికల్పానందుల ఆశీర్వచనంతో శ్రీమతి తోపేటి భీష్మమ్మ అధ్యక్షతన కుమారి నిండ్రకుంటి లక్ష్మి (రేడియో విద్వాంసురాలు-గాత్రం), శ్రీ చదలువాడ సత్యనారాయణ (భీమవరం - వైలిన్), శ్రీ ధర్మాల వెంకటేశ్వరరావు (మృదంగం), మరు రోజు శ్రీ ఎం. పి. పరిపూర్ణయ్యర్ (పాల్ఘాట్ - గాత్రం), శ్రీ ఆదిగర వెంకట కృష్ణారావు (రాజమండ్రి - వాయులీనం), శ్రీ ఎల్లా వెంకటేశ్వరరావు (విజయవాడ - మృదంగం), ఆర్తి విజయసారథి (కోట నచ్చిదానంద శాస్త్రి) హరికథాగానం జరిగాయి. అదివారం వాడు ఏర్పాటు చేయబడ్డ పిల్లల కార్యక్రమం ప్రశంసనీయంగా వుంది. కుమారీలు నిడదవోలు క్షేమమణి—ఆరిపిరాల స్వరజ్యోత్స్న—భోగరాజు ఇందిర—పానుగంటి విజయలక్ష్మి—పాలూరి ఆనందకుమార్ మొదలగు బాలబాలికలిందు పాల్గొని తమ గాత్రమూ వాద్య ప్రతిభా ప్రదర్శించారు. సాయంత్రం శ్రీ జీలేటి వెంకటేశ్వర్లు (రేడియో విద్వాంసుల) గానమూ తిరువేటి పాన్నారావు నందరావు కమల కరరావు గార్లు వాయులీనమూ మృదంగమూతో గానమూ కావేరీ జరిగింది. శ్రీ మలుకుట్ల సదాశివశాస్త్రి త్యాగరాజ చరితము హరికథా గానం చేశారు.

సోమవారం రోజున శ్రీ టి. ఆర్. మల్లిఖార్జున్ గాత్రం—శ్రీ మహేంద్రవాడ కామేశ్వరరావు వాయులీనమూ—శ్రీ జంధ్యాల జవార్థవశాస్త్రి మృదంగవాద్యంతో గానసభ, శ్రీ అమ్మల విశ్వనాథభాగవతార్ హరికథా కాలక్షేపం జరిగింది.

మంగళ సభకు వి గర పాలకాధ్యక్షులు శ్రీ నిడదవోలు వెంకటనరసింహం అధ్యక్షత వహించారు. శ్రీ మహావాది వెంకటప్పయ్య శాస్త్రిగారి గాత్రం, శ్రీ కోటిపల్లి సూర్యప్రకాశరావు శ్రీ తిరువతి రామానుజసూరి గార్ల గానమూ సభలకు ఉన్నతస్థాయి నిచ్చాయి. శ్రీ నిడదవోలు అచ్యుతరామయ్య, శ్రీ బుగ్గా సాయయ్యశాస్త్రిగార్ల వందన సమర్పణలతో సభలు ముగిశాయి. (స్వ వి.)

శ్రీశైలంలో అన్నదానము

కర్నూలు, మే 3: శ్రీశైలక్షేత్రములో గుంటూరు నగర్లో 'అఖిల భారత శ్రీశైలక్షేత్రా ఆర్యవైశ్య నిత్య అన్నపూర్ణసత్రము' వారు గత మాసంలో 926 మంది భక్తులకు అన్నదానముచేశారు. భక్తులు ఉదారముగా విరాళాలు ఇవ్వగలసిందిగా పైసత్రంవారి మనవి.

శంకర జయంతి

నూజివీడు, మే 2. స్థానిక శ్రీసీతారామ మందిరమునకు గల ఆదివారం శంకరజయంతి అతి వైభవముగా జరుపబడినది. ఉదయం శ్రీయుతులు కోలాచల వేంకటేశ్వరశాస్త్రి, కురుగంటి నర్సావధానులు, పణిభట్ల సుబ్రహ్మణ్యశాస్త్రి, ఆకెళ్ల సత్యనారాయణ ప్రభృతులు వేదపఠన నముతో శ్రీ శంకరాచార్య పటమును రథముపై వూరేగించారు. అనంతరం మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, శ్రీ శంకరాచార్య సహస్రనామార్చన జరిపారు. సాయంత్రము శ్రీ దుర్వా మహీ హనుమంతరావు అధ్యక్షతన జరిగిన మహాసభలో 'శ్రీ శంకర విజయము—అద్వైత బోధ'ను గూర్చి శ్రీ చివుకుల వేంకట సుబ్రహ్మణ్యధనులు, శంకర కృత రామకర్ణామృతమును గూర్చి శ్రీ కొండపల్లి రామచంద్రరావుపంతులు ఉపన్యసించారు. శ్రీ పురాణం కుమార రాఘవశాస్త్రి తాము రచించిన ఆంధ్ర సౌందర్య లహరిని చదివారు. శ్రీ ఆయంచ వీరబ్రహ్మాచార్యులు శంకరాచార్య స్తుతి పద్యాలను గానం చేశారు. శ్రీ జొన్నలగడ్డ మృత్యుంజయశర్మ భజ గోవింద' శ్లోకములను గానం చేశారు. శ్రీ శృంగేరి, శ్రీ కంచి కామకోటి పీఠ శంకరాచార్యులవారు ఆపూర్వకముగా పంపిన మంత్రాక్షతలు సదస్యులకు పంచిపెట్టబడినవి. శ్రీ పరిపంగ్ఖాన్ మృదంగం వాయించారు. శ్రీ సూరిపీఠారామాంజనేయుల వందన సమర్పణతో సభ ముగిసింది.

గుంటూరులో

స్థానిక 'నరసతి సదనము'లో ఆంధ్ర సంవత్ అధ్యర్థాన, హిందూకాలేజి బహూర్థాత పాఠశాల ఉపాధ్యాయబృందం ఆధ్వర్యాన శంకరజయంతి ఉత్సవాలు అత్యంత శ్రద్ధాభక్తులతో జరుపబడినవి. కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీ శంకరాచార్యుల వారు పంపిన శంకర రజత ప్రతిమకు షోడషోపచార పూజ, నామార్చన, వగైరా జరుపబడినవి. శ్రీ వంగల రామకృష్ణశాస్త్రి పూజాకార్యక్రమం నిర్వహించారు.

ఉపాధ్యాయబృందం వారు చదివిన ఉత్సవ సభకు శ్రీ పీరమగుంటి నీలకంఠశాస్త్రి అధ్యక్షత వహించారు. ప్రముఖులు రంగయ్యశాస్త్రి, రాయప్రోలు రామకృష్ణయ్య ప్రసంగించారు. శ్రీ పురాణం పురుషోత్తమశాస్త్రి సంగీత కచేరీ చేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. హనుమంతరావు స్వాగత వచనాలు పలికారు. శ్రీ ఎస్. శ్రీనివాసరావు వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

హరిజన బాలుర హాస్టల్ వార్షికోత్సవం

కాళహస్తి, మే 5: ప్రభుత్వ హరిజన బాలుర హాస్టల్ ప్రథమ వార్షికోత్సవము ఏప్రిల్ 28 వ పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎం. ఎస్. రావు అధ్యక్షతన జరిగినది. శ్రీ బాల్టీ కృష్ణదాసు బహుమతులను పంచిపెట్టారు. విద్యార్థుల వినోద కార్యక్రమాల అనంతరము శ్రీ బి. వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

ఉత్తమ పాఠశాలలకు రోలింగ్ కప్పుల ప్రదానం

కాళహస్తి, మే 5. కాళహస్తి పురపాలక సంఘం ఆధ్వర్యాన ఏర్పాటుచేయబడిన ప్రాథమిక పాఠశాలలో ఉత్తమమైనవాటికి రోలింగ్ కప్పుల బహుమతి ప్రధానోత్సవం గతగురువారం డా॥ పి. వెంకట్రామయ్య అధ్యక్షతన జరుపబడినది.

మొదటి బహుమతి సీనియర్ బేసిక్ పాఠశాలకు శ్రీ రామచంద్రరావు రోలింగ్ కప్పు, ద్వితీయ బహుమతి పద్మపాలిపేట ఎలిమెంటరీ పాఠశాలకు డా॥ పి. వెంకట్రామయ్య రోలింగ్ కప్పు, సగటున సీనియర్ బేసిక్ పాఠశాలకు శ్రీ ఎం. ఎస్. రోలింగ్ కప్పులను పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ అయ్యరామారావు ప్రదానం చేశారు.

సభాధ్యక్షులు మాట్లాడుతూ వచ్చే సంవత్సరంనుండి పిల్లలందరూ పోటీలకు రావాలనుటకు ఏర్పాటు చేయబడుతున్నారు. శ్రీ ఎ. రామచంద్రన్ సమీక్షను వివరించారు. శ్రీ నరసయ్య సమర్పణతో సభముగిసింది. (స్వ. వి)

కాళహస్తి సమితిలో దళపతుల శిక్షణ

కాళహస్తి, మే 3 ఏప్రిల్ 24నుండి 36వ తేదీవరకు కాళహస్తి పంచాయతీ సమితి అధ్వర్యమున, దళపతులకు, గ్రామ పంచాయతీ అధ్యక్షులకు, శిక్షణ కొనసంగబడెను. జిల్లా వ్యవసాయశాఖాధికారి, జిల్లా పశుగణాభివృద్ధి శాఖాధికారి, బ్యాంకు డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ ఎ. నారాయణస్వామి, వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ రాజగోపాల్, పశుశాఖ విస్తరణాధికారి శ్రీ పద్మనాభన్, సాంఘిక విద్యాధికారి శ్రీ కె. శ్రీరాములు, ముఖ్య సేవిక, హెల్త్ విజిటర్, ఆరోగ్యశాఖాధికారి, పంచాయతీల విస్తరణాధికారి శ్రీ నారాయణరెడ్డి వేదంగారు ఆయా విషయాలపై ఉపన్యసించారు. (స్వ. వి.)

ఆంధ్ర చేనేత సహకార సంఘం

విజయవాడ, మే 1: ఆంధ్ర చేనేత సహకార సంఘ కొత్త బిజినెస్ మేనేజరుగా శ్రీ జి. సూర్యం గత శుక్రవారం పదవీస్వీకారంచేశారు. ఈసంఘ బిజినెస్ మేనేజరుగా నియమింపబడిన తొలి అధికారి ఈయనే. శ్రీ సూర్యం సంఘ కార్యదర్శిగా తొమ్మిది సంవత్సరాలు పనిచేశారు. ప్రస్తుతం కార్యదర్శిగా శ్రీ ఎ. వెంకటేశ్వరరావు నియమితులయ్యారు.

ఈ ఉభయుల గౌరవార్థం ఆంధ్ర చేనేత సహకార సంఘంవారు నిన్నరాత్రి విందుచేశారు. (స్వ. వి.)

స్వదేశీ సహకార స్టోర్సు కార్యవర్గం

చిత్తూరు, మే 5: గత వారంలో స్టోర్సు సభ్యులు 7 గురిని డైరెక్టర్లను ఎన్నుకొన్నారు. ఆ 7 గురు డైరెక్టరుల మధ్య అధ్యక్ష, కార్యదర్శుల వెన్నుకొనుటకై ఈనెల 2 వ తేదీన 'స్టోర్సు' సభ్యుల సమావేశం జరిగినది. శ్రీ మిటా రంగయ్యశెట్టి అధ్యక్షులుగా, శ్రీ జి. కె. స్వామి ప్రధాన కార్యదర్శిగా, శ్రీ ఎస్. జి. వి. రామన్ సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఎన్నికైన వీరు ఆదివారం నాడు కార్యదర్శి బాధ్యతలు స్వీకరించారు.



మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌ను అమెరికన్ కాన్సుల్ జనరల్ డా॥ అల్బర్ట్ బి. ఫ్రాంక్లిన్ సెక్రటేరియట్‌లో ఇటీవల చూసినప్పటి చిత్రం

దేశాభివృద్ధికి సంఘసేవ పునాది

ఆంధ్రమహిళాసభ నర్సుల హాస్టల్‌కు శ్రీమతి విజయలక్ష్మి ప్రారంభోత్సవం

మద్రాస్, మే 6: మహారాష్ట్ర గవర్నరు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నిన్న సాయంత్రము ఇక్కడ సాంఘిక సేవాద్వారా సాధించిన కృషియే దేశముయొక్క అభివృద్ధికి కొలబద్దగా వుండగలదని అన్నారు. దేశము శీఘ్రగతిని అభివృద్ధి చెందుతున్న ఈ తరుణములో స్వచ్ఛంద సంఘ సేవా సంస్థలకు ప్రాధాన్యము ఎక్కువగా వుండగలదని ఆమె చెప్పారు.

ఆంధ్ర మహిళాసభవారు 3 లక్షలతో నర్సులు, కుటుంబసంక్షేమ కార్యకర్తల నిమిత్తము నిర్మించిన హాస్టలుకు ప్రారంభోత్సవముచేస్తూ దేశము పురోగతికి పునాదియైన సంఘసేవను దీక్షతో నిర్వహించాలని చెప్పారు.

మద్రాస్ గవర్నరు నర్సింగ్‌హోంకు అనుబంధించిన అంగవైకల్య చికిత్సాకేంద్రము హాస్టలుకు కూడ శంకుస్థాపనచేశారు. అంగవైకల్యులపట్ల దృక్పథము మారాలని, వారి దయ, దాక్షిణ్యముల అవధిదాటి తమకెక్కువ లోపము లేదని అంగవైకల్యులు భావించేటట్లు వుండాలని చెప్పారు.

నర్సులహాస్టలులో 100 మంది ఎహోయ నర్సులు, 50 మంది కుటుంబ సంక్షేమ కార్యకర్తలు వుండవచ్చును. రు. 1 లక్షా 30 వేలతో నిర్మించనున్న అంగవైకల్య చికిత్సా కేంద్ర హాస్టలులో 60 మంది పిల్లలు వుండుటకు అవకాశము వుంటుంది.

శ్రీమతి విజయలక్ష్మిపండిట్ శంకుస్థాపన చేయుటకు వచ్చినప్పుడు పోలియో కట్టులో వున్న ఒకబాలికచేత ఆమెకు పూలమాల వేయించారు. శంకుస్థాపన అయిన తరువాత శ్రీమతి పండిట్ నర్సులహాస్టలుకు రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవము జరిపారు.

అనంతరం జరిగినసభకు మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ కామరాజ అధ్యక్షత వహించారు.

ప్రారంభానంతరము శ్రీమతి దుర్గాబాయి స్వాగతము చెప్పి విద్య, వైద్యరంగాలలో 25 సంవత్సరాలుగా ఆంధ్రమహిళాసభ చేస్తున్న కృషిని వివరించారు.

ఆమె ఇలా అన్నారు: "ఇదివరలో అనేక సందర్భాలలో అనేక మంది సభ్యులకు స్వాగతమిచ్చే అవకాశము కలిగింది. కాని ఈసారి నా సంతోషమునకు పరిమితి లేకుండా వుంది. శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌ను తీసుకొని రాగలిగినందుకు చాలా ఆనందముగావుంది. నాకు ఇక్కడ మనము చేస్తున్న పనిని ఆమె చూడాలని నాకు చాలాకాలముగా కోరికవుంది. ఆమె జాతీయ అంతర్జాతీయ సంస్థలకు అధ్యక్షత వహించి దేశానికి కీర్తి తెచ్చారు. అంతేగాక ఆమె వైద్య, విద్యారంగాలలో ప్రశంసనీయమైన సేవచేశారు. ఉత్తరప్రదేశ్‌లో మంత్రిగా, రాయబారిగా, సమితి అధ్యక్షురాలుగా, అందమలో హైకమిషనర్‌గా పనిచేశారు.

25 సంవత్సరాల నుంచి ఈ సభ చేస్తున్న సేవ మీకందరికీ తెలిసిందే. వారల ఇక్కడ చెప్పకుండా నివేదికను శ్రీమతి పండిట్‌కు ఇస్తున్నాను.

ఇప్పుడు శ్రీమతి పండిట్ శంకుస్థాపన చేసిన హాస్టలుకు డాక్టరు బి. సి. రాయ్ శంకుస్థాపన చేశారు. 14 నెలలో నిర్మాణము పూర్తి అయింది. ఇందులో 175 మందివరకు వుండవచ్చును.

నర్సుల సభకము అమలు బాధ్యతను నిర్వహిస్తున్న స్వచ్ఛందసంస్థ ఇది ఒక్కటే. ఎందరినలకు ఒక నర్సు వుండాలంటే 8 లక్షలమంది నర్సులు కావాలి. ఈ లక్ష్యము నెరవేరుటకు చేయవలసిన కృషి చాలా వుంది"

మహిళా సభకు సరళవిధానాలు తోడ్పడుతున్నందుకు శ్రీమతి దుర్గాబాయి మద్రాస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కృతజ్ఞత తెలిపారు. రు 12 లక్షలతో హైదరాబాద్‌లో నిర్మించిన భవనానికి రేపు నెల 17 న ఉపరాష్ట్రపతి డాక్టరు జాకీర్ హుస్సేన్ ప్రారంభోత్సవము జరుపనున్నట్లు తెలియజేశారు.

ముఖ్యమంత్రి శ్రీ కామరాజ అధ్యక్షోపన్యాసములో ఆంధ్రమహిళాసభ కృషిని అభినందించి ఈ సంస్థకు జీవము శ్రీమతి దుర్గాబాయిగారేనని చెప్పారు. ఏవని చేపట్టినా ఆమె దీక్ష, పట్టుదల ప్రశంసనీయము అన్నారు.

డాక్టరు పద్మబాయి నర్సింగ్‌హోం చేసిన పనిని వివరిస్తూ నివేదికను సమర్పించారు.

"ప్రస్తుతము నర్సింగ్ హోంలో 75 పడకలున్నాయి. అంగవైకల్య చికిత్సా కేంద్రములో 40 మంది పిల్లలు వుంటున్నారు. ఔట్ పేషెంట్ విభాగములో రోజుకు 120-160 మంది వస్తూవుంటారు. 1962 లో 34,129 మందికి చికిత్సజరిగింది. 4,316 మందికి ప్రవేశము ఇవ్వబడింది. 1678 కాన్పులు జరిగాయి.

సహాయనర్సుల శిక్షణ 1953 లో ప్రారంభమైంది. 1962 ఆగస్టునుండి అభ్యర్థుల సంఖ్యను 60 నుంచి 100 కి హెచ్చించుటయేగాక ఉపకారవేతనము మొత్తమును నెలకు రు. 60 లకు హెచ్చించారు. ప్రస్తుతము 100 మందికి నాలుగుఏటుల్లో శిక్షణఇవ్వబడుతోంది. ఇంతవరకు ఈ సంస్థనుండి 220 మంది సహాయనర్సులు తయారుఅయి సమాజ సేవాకేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో పనిచేస్తున్నారు. 1959 లో ప్రారంభమైన కుటుంబనియంత్రణ శిక్షణపథకము కింద సంవత్సరానికి 50 మందికి శిక్షణ ఇవ్వబడుతోంది. మద్రాస్, ఆంధ్ర, మైసూరు, కేరళ, పుదుచ్చేరినుండి ఎన్నికఅయిన అభ్యర్థులకు నేర్పుతారు. 75 లు ఉపకారవేతనము నిస్తారు. ఇంతవరకు 148 శిక్షణపొంది వెళ్లారు.

సభ ధర్మకర్త అయిన శ్రీ ని. పానుమంతరావు దంపతులు ఉదార విరాళంతో 1960 లో ప్రారంభమైన ఈశ్వర ప్రసాద్ చిత్తూరులోని అంగవైకల్య చికిత్సా కేంద్రము భవన నిర్మాణమునకు విద్యా మంత్రిత్వమారు 1,32,142 లు గ్రాంటుగా ఇచ్చారు. ఇంతవరకు ఈ కేంద్రములో 15 మంది పిల్లలు చికిత్సపొంది వెళ్లారు. ప్రస్తుతము 41 మంది (26 బాలురు 15 బాలికలు) చికిత్స పొందుతున్నారు. 6 గురు బయట వుంటూ ఇక్కడ చికిత్సపొందుతున్నారు.

ఇదేగాక సభ మాంటెసోరీ, ప్రాథమిక పాఠశాలనుకూడ నిర్వహిస్తున్నది.

అత్యవసర పరిస్థితి ఏర్పడిన తరువాత ఆంధ్ర మహిళాసభ హోం నర్సింగ్, ప్రాథమిక చికిత్సా తరగతులను ప్రారంభించి పౌరులకు శిక్షణ అవకాశములు కల్పించింది. మొదటి జట్టుకు శిక్షణ పూర్తి అయినట్లు" నివేదిక తెలుపుతోంది.

శ్రీమతి లీలాగౌరి బాజీ శుభ సందేశాలను చదివి వినిపించారు.

ఆంధ్ర మహిళాసభను దీక్షతో, శ్రద్ధతో ఇంత అభివృద్ధిలోకి తెచ్చినందుకు శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్‌ను అభినందిస్తూ శ్రీమతి పండిట్ ఇలా చెప్పారు: "దేశము క్రమంగా అభివృద్ధి అవుతోంది. ప్రజలు చైతన్యవంతులవుతున్నారు. ఇదివరకు జరిగిన లోపమును భర్తీ చేయుటయేగాక సంఘసేవను మరింతగా పెంచవలసిన అవసరమువుంది. ఏ ఒక నర్సుకు వెనుకబడివున్నా అది అభివృద్ధికి ఆటంకముగా తయారు అవుతుంది.

ఈ సంస్థ ఇస్తున్న శిక్షణవలన స్త్రీలు పురుషులతో సమానముగా నిలబడి దేశాభివృద్ధికి తోడ్పడగలుగుతారు. సంఘసేవ చేయుటకు ఇంటిని వదిలిపెట్టనవసరములేదు. ఇంటిని చక్కబెట్టే స్త్రీలు దేశమునంతను తమ ఇల్లుగా భావించి సేవ చేయాలి. ఈ శిక్షణవలన స్త్రీలకు అనేక కొత్త మార్గాలు ఏర్పడుతున్నాయి. స్త్రీలకు సేవచేసే అవకాశాలు అనేకము వచ్చాయి. కొద్దిలోజల్లో దేశములో సంఘస్వరూపము మారిపోనున్నది. ఈ పరిస్థితులలో ఆంధ్ర మహిళాసభలాంటి సంస్థలకు చాలా ప్రాధాన్యము వుంటుంది."

విద్యాశాఖల డైరెక్టరు డా. (కుమారి) ఎ. బి. మరికార్ వైద్య, సాంఘిక సంక్షేమ కార్యక్రమాలలో మహిళాసభ చేస్తున్న కృషిని అభినందించారు. రాష్ట్రంలో 8 కేంద్రాలలో 400 మంది నర్సులు తయారు అవుతున్నారని, 59 మంది సైనిక సేవకు వెళ్లాలని చెప్పారు. ప్రస్తుతము కొరత లేకపోయినా అవసర పరిస్థితులలో సహాయనర్సులు ఉపయోగపడతారని అన్నారు.

శ్రీమతి వి. లక్ష్మీపార్వతి వందనసమర్పణ చేశారు.

శ్రీమతి పండిట్ గౌరవార్థము రాత్రి రజితోత్సవమందిరములో విందు జరిగింది.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నిన్న మధ్యాహ్నం ఆంధ్ర మహిళాసభను, నాగేశ్వర శివనివాహ్, పనితా, బాలనివాహ్‌లును చేనేత కార్యశాలా, శాంధోంలోని ముద్రణాలయాలను చూచారు.

మధుర మీనాక్షి తిరుకళ్యాణం

మధురై, మే 5: పనంతోత్సవముల నందరుమున మీనాక్షి-సుందరేశ్వరర్ దేవాలయం కళ్యాణమంటపములో నేడు మీనాక్షి—సుందరేశ్వరుల 'తిరుకళ్యాణోత్సవము' జరిగింది.

వేలకొలది భక్తుల మధ్యనుండి పుండి పుత్సవము తిలకించారు. ప్రవేశము లభించక 2 లక్షల మంది బయటనే వుండిపోవలసి వచ్చింది.

కళ్యాణోత్సవము వీక్షించిన విదేశీయులలో 4 గురు అమెరికన్‌లు, ఒక జర్మన్ జాతీయుడు వున్నారు.

స్వర్ణ నియంత్రణ నిబంధనలవలన మీనాక్షి అమ్మవారికి కొత్త 'తాళి' లేకుండా పోయింది. నేడు పాత మంగళసూత్రమునకే మెరుగు పెట్టించి మీనాక్షి మెడకు కట్టించబడింది.

అమెరికా అకాడమీకి సభ్యునిగా భాభా ఎన్నిక

బొంబాయి, మే 4 అమెరికా జాతీయ విజ్ఞానశాస్త్రాల అకాడమీలోని విదేశీ సభ్యునిగా అణు విద్యుత్ సంశోధకుడు డా. హెచ్. జె. భాభా ఎన్నికయ్యారు. అకాడమీ విదేశీ సభ్యుల సంఖ్య ప్రస్తుతం 60.

ఆసియాఖండానికి చెందిన తృతీయ విదేశీ సభ్యుడు డా. భాభా. మిగిలిన ఇద్దరు జపానీయులు.

దక్షిణాఫ్రికాలో బహుజాతులవారికి ఒకే విందు

బ్రిటిష్ రాయబారి చొరవ

జోహన్స్‌బర్గ్, మే 5: బ్రిటిష్ రాణి జన్మదినోత్సవ సందర్భంగా, కేప్‌టవున్ (దక్షిణాఫ్రికా)లోని బ్రిటిష్ రాయబార కార్యాలయంవారు బహుజాతుల వారికి ఒకేచోట విందుచేసి ఒక సత్సంప్రదాయాన్ని తీసుకొచ్చారు.

దక్షిణాఫ్రికాలో యిలా అన్ని జాతుల వారికి ఒకేపారికి ఒకేచోట విందు చేయడం యిదే ప్రథమం. ఇందుకు నిరసనగా డా. వెర్వోర్డ్ ప్రభుత్వ సభ్యులకు, యితర దౌత్యవరాలవారికి ఆహ్వానాలు పంపివున్నప్పటికీ, దక్షిణాఫ్రికా విదేశాంగమంత్రి శ్రీ ఎరిక్‌ల్ మాత్రమే విందుకు హాజరయి ఎలిజబెత్ రాణి ఆయురారోగ్యాలను కోరుతూ పానీయం సేవించుకున్న సందర్భంగా చేసిన ఉపన్యాసం ఒక్క నిముషంలోపలే ముగించారు.

బ్రిటిష్ రాయబారి సర్ జాన్‌మాడ్ నివాసభవనం ఆవరణలో జరిగిన యీ విందులో అన్ని జాతులవారికి సుమారు 1000 మంది అతిథులకు మతు పానీయాలు యివ్వబడినవి. వేల వారు శ్వేతజాతులైన ఆఫ్రికనులకు పానీయాలు యివ్వడం దక్షిణాఫ్రికాలో ఒకసారి అయినా సర్‌జాన్ పై విధంగా చేశారు.

అధికారరీత్యా జరిపిన విందుకు 200 మందికి ఆహ్వానాలు పంపితే 115 మంది మాత్రమే హాజరయ్యారు. అన్నిజాతులవారికి కలిసిచేసిన విందుకు స్థానిక ప్రముఖ భారతీయుడు శ్రీ బి. డి. చావ్‌డాకు కూడా ఆహ్వానం పంపించారు.

దక్షిణాఫ్రికాలోని అమెరికా రాయబారి కార్యాలయంవారుగూడ జూలై 4న వారికి స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా జరిపేందుకు ఇదివరలో సర్‌జాన్ పద్ధతిని అనుసరిస్తారా? అన్నదానిపై ఊహాగానాలు మొదలైనవి.

55 మందిలో ఒక్కడు అదృష్టవంతుడు

కామరూన్ శిఖరంపై విమాన ప్రమాదంలో 54 మంది మృతి

పారిస్, మే 5: నిన్న డౌవాలా (కామెరూన్)నుండి లాగోస్ (నైజీరియా)కు బయల్దేరిన డి సి-6 జెట్ లైనర్ ఆఫ్రిక్ విమానం డౌవాలా విమానాశ్రయంనుండి బయల్దేరిన పదహేను నిమిషాలకల్లా ప్రేలిపోయిందని నేడు ఫ్రెంచి రేడియో వెల్లడి చేసింది.

ఈ విమానం తాలుకు శిథిలాలు కామెరూన్ శిఖరంపై కనబడ్డాయి.

విమానంలో 48 ప్రయాణీకులు, 7 గురు సిబ్బంది ఉన్నారు. శవాలకోసం గాలిస్తున్న బృందాలకు ప్రాణాలతో ఉన్న ఒక వ్యక్తి మాత్రమే కనబడ్డాడు. అతడు అమెరికన్ అని భావిస్తున్నారు. అతనికి సుమారు 50 సంవత్సరాలుండవచ్చు.

నేటి వేకువన సేనలు, పోలీసు, బాలభటులు మున్నగువారితో కూడిన రక్షక బృందాలు బ్యాంకట్టాణనుండి బయలుదేరి విళ్ళాయి. వారు కామెరూన్ శిఖరంపైకల దట్టమైన అడవి నంతటినీ గాలించి వెదుకుతున్నారు.

ప్రయాణీకుల్లో ఈ ఫ్రెంచి బాషను మాట్లాడే 13 ఆఫ్రికన్ రాజ్యాలను కలిపే ఆఫ్రో-మలగాసీ సహకార్య ప్రధాన కార్యదర్శి, శ్రీ ఎం. బెర్నార్డ్ దాగ్నాన్ కూడా ఉన్నారు. ఫ్రెంచిభాషను మాట్లాడే ఆఫ్రికన్ రాజ్యాల సమిష్టిగా ఈ విమానాన్ని నడుపుతున్నాయి.

కత్తిపోట్లుతో ఒకరి మృతి

(స్వకీయ విలేకరి)

నెల్లూరు, మే 6: కత్తిపోట్లతో కావలి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పబడిన వాటిరాత్రి ముంగం వెంకటరెడ్డి (వయస్సు 30 సిండ్లు) అనే వ్యక్తి మరణించాడు. ముంగం వెంకటరెడ్డి కావలితాలూకా బూదంగుంట గ్రామవాస్తవ్యుడు. ఈనెల 2 వ తేదీన ఆదివూరిలోని మరొకరితో ముంగం వెంకట రెడ్డి కొట్లాడినాడు, కొట్లాట జరిగిన వెంటనే అతనివ్యక్తి కొడుకువచ్చి వెంకట రెడ్డి వీపుకాలో పొడిచినట్లు తెలుస్తున్నది. ఈ సమాచారమందిన వెంటనే నెల్లూరు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి. వి. జి. కృష్ణమూర్తి మొన్న ఆగ్రామానికి వెళ్లారు. కావలి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

గల్లంతైన మనిషి శవం

ఏప్రిల్ 29 నుండి కనుపించకుండా బూడిపాయ్యయ్య అనే వ్యక్తి శవం, కావలికి వాయవ్యమైళ్ళలో వారాయణ పురంకు ఉత్తరంగా ఆడవిలో ఈనెల 1 వ తేదీ సాయంత్రం కనుచెలుపెర్ల వాస్తవ్యుడు. పాయ్యయ్య శవంపై కత్తిపోటు, గొంతుపిసికి చంపినగుర్తులు కనిపించాయని తెలుస్తోంది.

తలనొప్పి నుంచి సత్వర, మరియు పూర్తి నివారణకు

'ఆస్ప్రో'

'ఆస్ప్రో'లోవున్న శక్తివంతమైన ఔషధమంతా నిరపాయముగా బాధను నివారించునది మరొకటి లేదని వైద్యశాస్త్రము రుజువుచేసినది. 'ఆస్ప్రో' ఒక పరిశుద్ధ ఔషధం కావడం మూలంగా, స్త్రీపంచమంగా, లక్షలాది మంది బాధితులకు, సత్వర బాధ నివారణకు నిత్యం వైద్యులు ఉపయోగిస్తున్నారు. 'ఆస్ప్రో'లో హానికరమైన ఔషధములు లేవు, దీనిని సురక్షితముగా ఎంత కాలమైనా సేవించవచ్చును. ఎల్లప్పుడూ 'ఆస్ప్రో'మీ దగ్గర ఉండుకోండి.

'ఆస్ప్రో' అన్నిటికన్న సురక్షితమైనది, గుణకారి.

నికొలాస్‌వారి తయారు శాస్త్రీయత మరియు శుద్ధతకు మీకు గ్యారంటీ కలదు.

A.G. 158.TEL.



ఓహో! ఉత్తమ హుకరమైన హాయి గొలుపుతుంది! లైఫ్‌బాయ్ సబ్బుతో స్నానం. లైఫ్‌బాయ్! మురికిలోగం క్రిములను కడిగివేస్తుంది. లైఫ్‌బాయ్ వల్ల కుటుంబములో అందరి క్షేమం...ఆరోగ్యవంతం!

ఎక్కడ

లైఫ్‌బాయ్ ఉన్నదో

అక్కడ ఆరోగ్యము ఉన్నది

L 38-83 TL

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి



ఎసిసి వారి వాటర్‌ప్రూఫ్ (నీటితో పాడవని) సిమెంట్

ఎసిసి వారి వాటర్‌ప్రూఫ్ (నీటితో పాడవని) సిమెంటు అంటే తేమ వాతావరణములో మామూలు పోర్ట్‌లేండ్ సిమెంటు కంటె ఎక్కువ బాగుగా నిలవవుండే ప్రత్యేకమైన పోర్ట్‌లేండ్ సిమెంటు. దానిని వర్షములో రవాణా చేసినా కూడ పాడవదు. □దానితో కాంక్రీటు ఎక్కువ గట్టిగా మరియు నీరు యింకని విధముగా తయారవుతుంది. □అందువలన సిమెంటును పీలుగాలేని పరిస్థితులలో నిలవచేయ మరియు రవాణాచేయ అవసరమున్న సముద్రతీర ప్రాంతముల వారికి, వర్షపాతము హెచ్చుగాగల ప్రాంతముల వారికి యీ సిమెంటు ఎంతో పీలుగా ఉంటుంది.

మీకు కావలసిన ఎసిసి వారి వాటర్‌ప్రూఫ్ (నీటితో పాడవని) సిమెంటుకు, దాని విడుదలకైన అధికారమును పొందుటకు కావలసిన వివరములకు యీ క్రింది చిరునామాకు సంప్రదించండి:

ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

బొంబాయి . అహ్మదాబాదు . బెంగుళూరు . కలకత్తా . కోయంబత్తూరు . న్యూ ఢిల్లీ . ఇందోర్ . కాన్పూర్ . మద్రాసు . పాట్నా . సికిందరాబాదు

ఎసిసి
నాణ్యమైన సిమెంటుయొక్క చిహ్నము

□ఎసిసి వారి వాటర్‌ప్రూఫ్ (నీటితో పాడవని) సిమెంటుతో ఎక్కువ లాభములను ఎలా పొందగలరో మీకు సలహా యిచ్చుటకు ది కాంక్రీట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాయొక్క ఇంజినీర్లు సిద్ధముగా ఉన్నారు.

ది అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్ • ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ